https://www.sreechakranews.com

శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 305 | కర్నూలు | ఆదివారం, 17 మార్చి 2024

పేజీలు 09 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad

దేశంలో మోగిన ఎన్నికల నగారా

- 7దశల్లో పార్లమెంట్ ఎన్నికలు
- పార్లమెంట్‌తో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికలు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- మే 13న ఎపి, తెలంగాణ ఎన్నికలు
- అదేరోజు కంటోన్మెంట్ ఉప ఎన్నిక
- ఏప్రిల్ 19న తొలిదశ ఎన్నికల పోలింగ్
- ఏప్రిల్ 26న రెండో దశ ఎన్నికల పోలింగ్
- మే 7న మూడో దశ ఎన్నిలక పోలింగ్
- మే 13న నాలుగో దశ ఎన్నికల పోలింగ్
- మే 20న ఐదో దశ ఎన్నికల పోలింగ్
- మే 25న ఆరోదశ ఎన్నికల పోలింగ్
- జూన్ 1న ఏడోదశ ఎన్నికల పోలింగ్
- జూన్ 4న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్
- అదేరోజు ఫలితాల ప్రకటన
- దేశంలో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు

న్యూఢిల్లీ, మార్చి16(శ్రీచక్ర):

దేశంలో సార్వత్రిక ఎన్నికల నాగారా మోగింది. పార్లమెట్ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఏడుదశల్లో పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించబోతున్నారు. ఎన్నికల కోడ్ వెంటనే అమల్లోకి వచ్చింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకేరోజు ఎన్నికలు జరుగనున్నాయి. శనివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. లోక్‌సభతోపాటే నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్‌లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించారు.

2

ఎన్‌డిఎ నుంచి ఎవరు వెళ్లినా వద్దనలేదు



- తిరిగి వస్తామంటే కాదన లేదు
- టిడిపి కూడా వస్తామంటే కాదనలేదు
- పొత్తులపై స్పష్టం చేసిన అమిత్ షా

2

నెలాఖరులోగా ఓటరు కార్డులు

- సీఈవో ముఖేష్ కుమార్ మీనా

అమరావతి,మార్చి16(శ్రీచక్ర) :

దరఖాస్తు చేసిన వారికి నెలాఖరులోగా ఓటరు కార్డులు అందిస్తామని ఎపి ఎన్నికల కమిషన్ సీఈవో ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రంలో 46వేలకు పైగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. ఓటరు గుర్తింపు కార్డు లేకుంటే 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం. 85 ఏళ్లు దాటిన వృద్ధులు ఇంటి వద్దే ఓటు వేసే అవకాశం ఉంది. ఎన్నికల్లో 4 లక్షల మంది ఉద్యోగులను వినియోగిస్తున్నాం. ఈసారి ఆన్‌లైన్ ద్వారా నామినేషన్ వేసేందుకు అవకాశం ఉంది. క్రిమినల్ కేసులు ఉన్న అభ్యర్థులు పత్రికలు, టీవీల్లో ప్రకటనలు ఇవ్వాలి. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో భద్రత పెంచుతాం. ఈవీఎంలు, వీవీప్యాట్‌లు ఇప్పటికే పరీక్షించాం. ఇప్పటి వరకు రూ.164 కోట్ల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నాం' అని సీఈవో వివరించారు.

జగన్ పాలనకు కౌంట్ డౌన్ ప్రారంభం

- ఉన్మాది పాలనకు చరమగీతం పాడాల్సిందే
- ఎన్నికల కోడ్‌తో ఇక అరాచకాలకు అడ్డుకట్ట
- ఎన్డీఎకు దేశంలో 400 సీట్లు ఖాయం
- ఎపిలోనూ ఎన్డీఎకే అధికారం
- టిడిపి లీగల్ సెల్ సమావేశంలో చంద్రబాబు

విజయవాడ, మార్చి16(శ్రీచక్ర):

కేంద్ర ఎన్నికల సంఘం ఏపీలో ఎన్నికల తేదీలను ప్రకటించడంతో ఎపిలో జగన్ పాలనకు కౌంట్ డౌన్ మొదలయ్యిందని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే ఇక అరాచక పాలనకు చరమగీతం పడినట్లేనని అన్నారు. టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో శనివారం నాడు జనరల్ ఎలక్షన్ సమ్మిట్ జరిగింది. ముఖ్య అతిథిగా చంద్రబాబు హాజరయ్యారు. వివిధ ప్రాంతాల నుంచి పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

2

ఎన్‌డిఎ నుంచి ఎవరు వెళ్లినా వద్దనలేదు

- తిరిగి వస్తామంటే కాదన లేదు
- టిడిపి కూడా వస్తామంటే కాదనలేదు
- పొత్తులపై స్పష్టం చేసిన అమిత్ షా

న్యూఢిల్లీ, మార్చి16(శ్రీచక్ర):

టీడీపీ, జనసేనలు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో చేరాయి. ఏపీలో త్వరలోనే జరగనున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ,- తెలుగు దేశం -జనసేన చేతులు కలిపి పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. వచ్చే ఎన్నికల్లో ఈ పార్టీలు సంయుక్తంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పార్టీ వైఎస్సార్ సీపీపై పోటీ చేయనున్నాయి. అయితే.. ఆరు సంవత్సరాలకు పైగానే ఎన్డీయే కూటమికి దూరంగా ఉండడం.. ఇప్పుడు ఎన్నికలకు ముందు బీజేపీతో టీడీపీ చేతులు కలిపి ఎన్డీయేలో చేరికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందేహాలకు ఇప్పటి వరకు టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు మాత్రమే సమాధానం చెబుతూ వచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలనను పారదోలేందుకు, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు బీజేపీతో చేతులు కలిపామని ఆయన వ్యాఖ్యానిస్తూ వస్తున్నారు. 30 ఏళ్ల వెనక్కి వెళ్లిపోయిన రాష్ట్రం తిరిగి అభివృద్ధి బాటలో నడవాలంటే కేంద్రం సహకారం అవసరమని.. అందుకే బీజేపీతో చేతులు కలిపామని చంద్రబాబు చెప్పారు. అంతేకాదు.. కేంద్రంతో తమకు ఎలాంటి విభేదాలు లేవన్నారు. అయితే..ఈ విషయంపై ఇప్పటి వరకు బీజేపీ నుంచి ఎవరూ స్పందించలేదు. ఇలాంటి సమయంలో అనూహ్యంగా బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబును మేం ఎన్డీయే కూటమి నుంచి వెళ్లిపోవాలని చెప్పలేదు. ఆయనంతట ఆయనే వెళ్లిపోయారు. తిరిగి మళ్లీ రమ్మని కూడా అనలేదు. ఆయనంతట ఆయనే తిరిగి వచ్చి చేతులు కలిపారు. ఎన్డీయే కూటమిలో ఉన్న ఎవరినైనా మేం కాదనలేదు. వచ్చి కలుస్తామంటే వద్దనలేదు అని అమిత్ షా వ్యాఖ్యానించారు. తాజాగా శుక్రవారం రాత్రి ఓ ప్రధాన వార్తా సంస్థ ఢిల్లీలో నిర్వహించిన కాంక్లేవ్‌లో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. టీడీపీ-జనసేనలతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే జత కట్టడంపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. 2018లో చంద్రబాబు తనంతట తానే ఎన్డీయే కూటమి నుంచి బయటకు వెళ్లిపోయారని.. అప్పుడు తాము అడ్డు చెప్పలేదని అన్నారు. అయితే.. తమను కాదనుకున్న తర్వాత.. చంద్రబాబు 2019లో జరిగిన ఏపీ ఎన్నికల్లో ఓడిపోయారని షా చెప్పారు. దీంతో ఆయన రియలైజ్ అయ్యారని చెప్పారు. గత అనుభవాల నేపథ్యంలోనే తిరిగి ఎన్డీయే కూటమిలో చేరేందుకు చంద్రబాబు ఆసక్తి చూపించారని అమిత్ షా(ంపతిబిరబరజీ) చెప్పారు. వస్తామన్న పార్టీకి తాము అడ్డు చెప్పబోమని, అందుకే చేతులు కలిపామని వ్యాఖ్యానించారు. ఇక, ఇదే సమయంలో రాజ్యసభలో వైఎస్సార్ సీపీ అధినేత, సీఎం జగన్ మోహన్‌రెడ్డికి చెందిన ఎంపీలు బీజేపీకి మద్దతుగా అనేక సందర్భాల్లో ఎన్డీయేకి సహకరించారు కదా.. ఇప్పుడు ఆయనపైనే ఎందుకు తలపడుతున్నారన్న ప్రశ్నకు కూడా అమిత్ షా ఆసక్తికర సమాధానం చెప్పారు. పార్లమెంటులో ఓటింగుకు, రాజకీయ పార్టీల మధ్య పొత్తులకు సంబంధం ఉండదు. పార్టీల మద్దతు ద్వారా పార్లమెంటులో ప్రజలే ఓటేస్తారు. ఈ అంచనా మీదే ఎంపీలు ఓటేస్తారు. వైఎస్సార్ సీపీ మాకు అన్ని సందర్భాల్లోనూ అనుకూలంగా ఓటేయలేదు. మూడు సార్లు మా విధానాలను వ్యతిరేకించింది. ఓటింగుకు దూరంగా ఉంది. రాజకీయ పార్టీల మద్దతుతో పొత్తులు ఏర్పడవు. విధానాల పరంగానే ఏర్పడతాయని బీజేపీ నేత అమిత్ షా వ్యాఖ్యానించారు. 2018లో టీడీపీ.. ఎన్డీయే కూటమి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలంటూ.. ధర్మ పోరాటాల పేరుతో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఢిల్లీ వేదికగా నిరసనలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య స్నేహ పూరిత వాతావరణం దెబ్బతింది. అప్పటి వరకు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న టీడీపీ ఎంపీలు అశోక్ గజపతి రాజు, సుజనా చౌదరిలు రాజీనామా చేశారు.ఈ క్రమంలోనే 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ పోరు సాగించింది. ఆ ఎన్నికల్లో 3 పార్లమెంటుస్థానాలకు, 23 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైంది. అయితే.. ఆరేళ్ల తర్వాత.. తిరిగి ఇరు పార్టీలకు మధ్య సంధి ఏర్పడింది. వచ్చే ఎన్నికల్లో బీజేపీ-టీడీపీ-జనసేనలు కలిసి ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాయి. ఇప్పటికే టీడీపీ 144 అసెంబ్లీ, 17 పార్లమెంటు సీట్లు తీసుకోగా, బీజేపీ 10 అసెంబ్లీ, 6 పార్లమెంటు స్థానాలు తీసుకుంది. ఇక, పొత్తులో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ, 2 పార్లమెంటు స్థానాలు దక్కాయి.

దొంగ ఓట్ల కోసం వైసిపి కుట్ర

బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి వెల్లడి

విజయవాడ,మార్చి16(శ్రీచక్ర) :

రాబోయే ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయించుకోవడానికి వైసీపీ కుట్ర పన్నుతోందని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ఆదివారం ఎన్నికల శంఖారావాన్ని ప్రధాని మోదీ ప్రారంభించబోతున్నారని పురందేశ్వరి తెలిపారు. శనివారం నాడు బీజేపీ కార్యాలయంలో పురందేశ్వరి మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనకు ప్రతి ఒక్కరూ బీజేపీ పట్ల ఆకర్షితులవుతున్నారని చెప్పారు. ఇతర పార్టీలో సమర్ధవంతంగా పనిచేసిన వారు తమ పార్టీకి ఆకర్షితులై చేరుతున్నారని అన్నారు. ఏపీలో వైసీపీ పాలనలో అవినీతి బాగా పెరిగిపోయిందని అన్నారు. రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగుతుందన్నారు. మూడు ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి సీఎం జగన్‌రెడ్డి పాలిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఇక ఎన్నికలకు అడుగుపెట్టినట్లేనని చెప్పారు. జగన్ దుష్టపాలనకు చరమగీతం పాడాల్సిన బాధ్యత ప్రతి ఆంధ్రుడిపై ఉందని చెప్పారు. దొంగ ఓట్లు వేయించుకోవడానికి వైసీపీ సమయాత్తం అవుతుందన్నారు. వై నాట్ 175 అంటే దొంగ ఓట్లతో గెలుద్దామనే జగన్ ధీమాగా ఉన్నారని చెప్పారు. డీఎస్సీ పరీక్షలో పది లక్షల మంది ఎన్నికల్లో పాల్గొనకుండా ఉండాలనే ఎన్నికల సమయంలో పరీక్షలు పెట్టారని మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగ సంఖ్య పెంచింది జగనే అని ధ్వజమెత్తారు. దుష్ట ఆలోచన కలిగిన ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. రోడ్లన్నీ గతుకుల మయం అయ్యాయని చెప్పారు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. బీజేపీ, జనసేన, టీడీపీ పొత్తును ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. తమ అభ్యర్థులకు సంబంధించి అధిష్ఠానం త్వరలోనే ప్రకటిస్తుందని వివరించారు.

జగన్ పాలనకు కౌంట్ డౌన్ ప్రారంభం

- ఉన్మాది పాలనకు చరమగీతం పాడాల్సిందే
- ఎన్నికల కోడ్తోఓ ఇక అరాచకాలకు అడ్డుకట్ట
- ఎన్డీఎకు దేశంలో 400 సీట్లు ఖాయం
- ఎపిలోనూ ఎన్డీఎకే అధికారం
- టిడిపి లీగల్ సెల్ సమావేశంలో చంద్రబాబు

విజయవాడ,మార్చి16(శ్రీచక్ర):

కేంద్ర ఎన్నికల సంఘం ఏపీలో ఎన్నికల తేదీలను ప్రకటించడంతో ఎపిలో జగన్ పాలనకు కౌంట్ డౌన్ మొదలయ్యిందని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే ఇక అరాచక పాలనకు చరమగీతం పడినట్లేనని అన్నారు. టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో శనివారం నాడు జనరల్ ఎలక్షన్ సమ్మిట్ జరిగింది. ముఖ్య అతిథిగా చంద్రబాబు హాజరయ్యారు. వివిధ ప్రాంతాల నుంచి పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... చరిత్రలో నిలిచి పోయేలా దేశంలో ఎన్డీఏ 400కు పైగా సీట్లను గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతకాలం దాడులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన జగన్ ప్రభుత్వం అరచాకాలకు తెరపడిందన్నారు. ఎన్నికల సంఘం తేదీల షెడ్యూల్ కూడా ఇచ్చిందని... వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని సమర్ధవంతంగా అడ్డుకోవాలని చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజలు గెలవాలి... రాష్ట్రం నిలబడాలి అనే స్లోగన్‌తో ముందుకు సాగుతామని తెలిపారు. ఇంకా 57 రోజులు పోలింగ్‌కు సమయం ఉందన్నారు. చరిత్ర తిరగ రాయబోతున్నామని సైకోను ఇంటికి పంపించేందుకు ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఇప్పటి నుంచే ఎలక్షన్ కోడ్ అమల్లోకి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సైకో దురాగతాలను ప్రజలకు చెప్పాలని అన్నారు. ధైర్యంగా ఒక అడుగు ముందుకు వేయాలని.. దుర్మార్గపు పాలనను తరిమి కొట్టాలని అన్నారు. ఏపీలో, దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం స్థాపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సైకో పాలనను , సైకోని ఓడించడం ఖాయమన్నారు. కౌంట్ డౌన్ ప్రారంభం అయ్యిందని ఉన్మాదులను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఏపీలో కూడా రికార్డు స్థానాల్లో గెలుస్తామని ఏపీని అభివృద్ధి చేస్తామని అన్నారు. అన్ని వనరులను ఉపయోగించుకుని అభివృద్ధిలో ఆంధ్రాను అగ్రగామిగా మలుస్తామని వివరించారు. రాష్ట్రం హితం కోరి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు పొత్తుతో వెళ్తున్నాయని అన్నారు. నేడు లీగల్ సమావేశాలు పెట్టుకుని పోరాటం చేసే పరిస్థితి ఉందన్నారు. తన పైనే ఎన్ని కేసులు పెట్టారో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. అసలు ఎప్పుడు ఎక్కడ కేసు నమోదు అయ్యిందో తెలియదని చెప్పారు. ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని అడిగి తనపై నమోదైన కేసులు తెలుసుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థ వల్లే నేటికీ న్యాయం బతుకుతుందని అన్నారు. పాలన, రాజకీయ, మీడియా వ్యవస్థలను న్యాయ వ్యవస్థ గాడిలో పెడుతుందని చెప్పారు. తనను అక్రమంగా అరెస్టు చేయడంతో నిద్రలేని రాత్రులు గడిపానని చెప్పారు. న్యాయ వాదులపై కూడా అన్యాయంగా కేసులు పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. కోర్టుకు వెళ్లి పరిస్థితిని వివరించి కేసులు కొట్టించుకునేలా చేశారని చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని దారుణాలు చేశారో చూశాం. అభ్యర్థులను భయపెట్టి విత్ డ్రా చేయించారు. గెలిచిన వారిని కూడా ఓడినట్లు అధికారులతో ప్రకటించారు. ఈ చేతకాని సీఎం జగన్‌రెడ్డి దుర్మార్గపు ఆలోచనలతో రాష్ట్రాన్ని నాశనం చేశారు. ఈ ఉన్మాది నుంచి రాష్ట్రాన్ని కాపాడటానికి న్యాయవాదులు కూడా సంఘటితం కావాలి. మన పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోండి. ప్రజలకు వాస్తవాలు వివరించి రాష్ట్రానికి మేలు చేయడంలో భాగస్వామ్యం కావాలి. న్యాయవాదులకు ఇచ్చిన హామీలు జగన్ అమలు చేయలేదు. మేము అధికారంలోకి వస్తే 'న్యాయమిత్ర పేరుతో ఏడు వేల రూపాయలు ఇస్తాం. జగన్ రూ. వంద కోట్లు ఇస్తా అని, రూ. ఇరవై కొట్లు ఇచ్చారు. మేము రూ. వంద కోట్లు న్యాయవాదులకు ఇచ్చి తీరుతాం. మెడికల్ కోసం రూ. ఐదు లక్షలు, యాక్సిడెంట్ పాలసీ రూ. పది లక్షల ప్రీమియం ప్రభుత్వం చెల్లిస్తుంది. అర్హులైన న్యాయ వాదులకు తప్పకుండా ఇంటి స్థలం ఇస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అని దుర్మార్గపు చట్టం జగన్ తెచ్చాడు. దుర్మార్గుడు చేతిలో పాలన ఉంటే ఎంత దారుణమో... ఏపీపీఎస్సీ తీరు నిదర్శనం. రెండు సార్లు వ్యాల్యూషన్ చేసినా కోర్టు కొట్టేసిం దంటే జగన్ చేతకానిపాలనను అర్థం చేసుకోండి. నాతో కలిసి పోరాటం చేసే వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది. నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణంరాజుని వదలకుండా జగన్ ఇబ్బందులు పెట్టారు. అతని కోసం జాగారం చేసి కాపాడాం...లేకుంటే చంపేసేవారు. మన రాష్ట్రాన్ని కాపాడటంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించాలి. మీలాంటి వాళ్లు చెప్పే మాటలు ప్రజలకు మరింత చేరువ అవుతాయి. మేధావులు అందరూ ఐక్యంగా బయటకి రండి.. రాష్ట్రం కోసం పని చేయండి. మన దేశం, మన రాష్ట్రం అభివృద్ధిలో ముందు ఉండాలి. ప్రపంచానికి మన దేశం ఆదర్శం, దేశానికి మన రాష్ట్రం ఆదర్శంగా ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేయాలంటే ఈ మూడు పార్టీలతోనే సాధ్యం. ప్రతిరోజూ ప్రచారం కోసం కొంత సమయం కేటాయించి మార్పులో భాగస్వామ్యం కావాలి. టైటిల్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌ను మేము తప్పకుండా రద్దు చేస్తాం అని చంద్రబాబు తెలిపారు.

దేశంలో మోగిన ఎన్నికల నగారా

- 7దశల్లో పార్లమెంట్ ఎన్నికలు
- పార్లమెంట్‌తో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికలు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- మే 13న ఎపి, తెలంగాణ ఎన్నికలు
- అదేరోజు కంటోన్మెంట్ ఉప ఎన్నిక
- ఏప్రిల్ 19న తొలిదశ ఎన్నికల పోలింగ్
- ఏప్రిల్ 26న రెండో దశ ఎన్నికల పోలింగ్
- మే 7న మూడో దశ ఎన్నిలక పోలింగ్
- మే 13న నాలుగో దశ ఎన్నికల పోలింగ్
- మే 20న ఐదో దశ ఎన్నికల పోలింగ్
- మే 25న ఆరోదశ ఎన్నికల పోలింగ్
- జూన్ 1న ఏడోదశ ఎన్నికల పోలింగ్
- జూన్ 4న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్
- అదేరోజు ఫలితాల ప్రకటన

దేశంలో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు

న్యూఢిల్లీ,మార్చి16(శ్రీచక్ర) :

దేశంలో సార్వత్రిక ఎన్నికల నాగారా మోగింది. పార్లమెట్ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఏడుదశల్లో పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించబోతున్నారు. ఎన్నికల కోడ్ వెంటనే అమల్లోకి వచ్చింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకేరోజు ఎన్నికలు జరుగనున్నాయి. శనివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. లోక్‌సభతోపాటే నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్‌లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించారు. లోక్‌సభకు మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలిదశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 19న నిర్వహించనున్నారు. రెండో దశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 26న, మూడో దశ ఎన్నిలక పోలింగ్ మే 7న, నాలుగో దశ ఎన్నికల పోలింగ్ మే 13న, ఐదో దశ ఎన్నికల పోలింగ్ మే 20న, ఆరోదశ ఎన్నికల పోలింగ్ మే 25న, ఏడోదశ ఎన్నికల పోలింగ్ జూన్ 1న జరుగనున్నాయి. జూన్ 4న లోక్‌సభ ఎన్నికలతోపాటే వివిధ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే దశలో, ఒడిశాకు రెండు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు లోక్‌సభ తొలి దశ ఎన్నికలతోపాటు ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి కూడా లోక్‌సభ నాలుగో దశ ఎన్నికలతోపాటు మే 13న ఒకే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఒడిశా రాష్ట్ర అసెంబ్లీకి లోక్‌సభ నాలుగు, ఐదు, ఆరు, ఏడు దశల ఎన్నికలతోపాటు నాలుగు దశల్లో మే 13న, మే 20న, మే 25, జూన్ 1న పోలింగ్ జరుగనుంది. ఇక కేవలం లోక్‌సభ ఎన్నికల పోలింగ్ విషయానికి వస్తే.. అరుణాచల్ ప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, చండీఘర్, డామన్ దయ్యూ, ఢిల్లీ, గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, కేరళ, లక్షద్వీప్, లడఖ్, మిజోరం, మేఘలాయ, నాగలాండ్, పుదుచ్చేరి, సిక్కిం, తమిళనాడు, పంజాబ్, తెలంగాణ, ఉత్తరాఖండ్లలో సింగిల్ ఫేజ్‌లో పోలింగ్ నిర్వహించనున్నారు. అదేవిధంగా కర్ణాటక, రాజస్థాన్, త్రిపుర, మణిపూర్‌లలో రెండు దశల్లో.. ఛత్తీస్‌గఢ్, అసోం రాష్ట్రాల్లో మూడు దశల్లో.. ఒడిశా, మధ్యప్రదేశ్, జార్ఖండ్‌లలో ఐదు దశల్లో.. మహారాష్ట్ర, జమ్ముకశ్మీర్‌లలో ఆరు దశల్లో, ఉత్తరప్రదేశ్, బీహార్, వెస్ట్ బెంగాల్లో ఏడు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. సార్వత్రిక ఎన్నికలతోపాటే తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల్లో మొత్తం 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సీఈసీ రాజీవ్‌కుమార్ చెప్పారు. తెలంగాణ లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అసెంబ్లీ స్థానం ఖాళీ అయ్యింది. మొత్తం 543 లోక్‌సభ స్థానాల్లో 412 జనరల్ స్థానాలు కాగా, 84 ఎస్సీ రిజర్వ్‌డ్, 47 ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు ఉన్నాయని ఆయన చెప్పారు.కాగా, ఈ సాధారణ ఎన్నికల్లో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ చెప్పారు. అందులో కోటీ 82 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 12 లక్షల పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 55 లక్షల ఈవీఎంలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో మొత్తం 1.5 కోట్ల మంది ఉద్యోగులు పాలుపంచుకోనున్నారని చెప్పారు. ఇకపోతే ప్రస్తుతం ఉన్న 17వ లోక్‌సభ కాలపరిమితి వచ్చే జూన్ 16వ తేదీతో ముగియనుంది. దాంతో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికలతో పాటు ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. దాంతో దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని సీఈసీ స్పష్టం చేశారు. జమ్ముకశ్మీర్‌లో ఇంకా ఎన్నికలు జరగాల్సి ఉందని తెలిపారు. దేశ వ్యాప్తంగా మొత్తం 7 దశలలో ఎన్నికలు జరగనుండగా.. ఏపీలో 4వ దశలో అసెంబ్లీకి, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించ నున్నారు. ఏప్రిల్ 18న ఏపీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నామని ఈసీ స్పష్టం చేసింది. అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం ఉంటుంది. 26వ తేదీన నామినేషన్ల పరిశీలించనున్నారు. అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణకు ఏప్రిల్ 29 వరకు ఛాన్స్ ఇచ్చారు. మే 13న ఎన్నికలు నిర్వహించి, జూన్ 4వ తేదీన ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. దాదాపు 12 రాష్ట్రాల్లో పురుషుల కన్నా మహిళా ఓటర్ల సంఖ్యే అధికం. దాదాపు కోటిన్నర మంది అధికారులు ఎన్నికల పక్రియలో భాగం కానున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం 55 లక్షల ఈవీఎమ్‌లు, 4 లక్షల వాహనాలు సిద్ధం చేస్తామని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. 85 ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతం కన్నా ఎక్కువ వైకల్యం ఉన్నవారికి ఇంటినుంచే ఓటు అవకాశం కల్పించారు. దేశ వ్యాప్తంగా పురుష ఓటర్లు 49.7 కోట్లు ఉండగా, మహిళా ఓటర్లు 47.1 కోట్లు ఉన్నారు. 88.4 లక్షల మంది దివ్యాంగ ఓటర్లు ఉండా, 1.85 కోట్ల మంది తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ప్రతి 1,000 మంది పురుషులకు 948 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లలో 48 వేల మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు.

దేశవ్యాప్తంగా ఏడుదశల్లో పోలింగ్

తొలిదశ ఎన్నికల్లో 102 నియోజకవర్గాలు

న్యూఢిల్లీ,మార్చి16(శ్రీచక్ర) :

లోక్‌సభ ఎన్నికలు ఏడు దశల్లో ఉండనున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఏప్రిల్ 19 నుంచి ప్రారంభమయ్యే తొలి దశ ఎన్నికలు జూన్ 7న జరిగే ఏడో దశ పోలింగ్‌తో ముగుస్తుంది. ఏఏ విడతలో ఎన్ని నియోజకవర్గాలకు పోలింగ్ జరుగుతుందో కూడా ప్రకటించింది. ఈసీసీ ప్రకటించిన ప్రకారం, ఏప్రిల్ 19న తొలిదశ ఎన్నికల్లో 102 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగనుంది. రెండో విడత ఏప్రిల్ 26న 89 నియోజవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది. మూడో విడత మే 7న 94 నియోజకవర్గాల్లో పోలింగ్ ఉంటుంది. నాలుగో విడత మే 13న 96 నియోజకవర్గాల్లో , మే 20న ఐదవ విడత 49 నియోజకవర్గాల్లో, మే 25న ఆరో విడత 57 నియోజకవర్గాల్లో, జూన్ 1న ఏడో విడత 57 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తారు.

ఆంధ్రరాష్ట్రం కోసం అమరజీవి పొట్టిశ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయం

జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన

కర్నూలు, మార్చి 16 (శ్రీచక్ర):

ఆంధ్రరాష్ట్రం కోసం అమరజీవి పొట్టిశ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పేర్కొన్నారు. శనివారం స్థానిక చిల్డ్రన్స్ పార్క్ లోని అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పూలమాలలు వేసి నివాళులర్పించినారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ఎనలేనిదన్నారు.. ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు పొట్టిశ్రీరాములు చేసిన కృషి చిరస్మరణీయం అని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఆయన చేసిన త్యాగం, పోరాటం నేటి యువతకు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 న జన్మించి 1952 డిసెంబరు 15న అమరులయ్యారని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడని ఆయన త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం 1956 నవంబర్1 న ఏర్పడిందని అన్నారు. పొట్టి శ్రీరాములు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడని, తర్వాత మళ్ళీ 1941-42 సంవత్సర కాలంలో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించాడని అన్నారు. ఆంధ్రులకు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణ భూతుడైనవారని, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు విశేష కృషి చేసిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటలక్ష్మమ్మ. చిల్డ్రన్స్ పార్క్ ఎండి ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు జయంతిని అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరం

● **టిడిపి అభ్యర్థి టి.జి భరత్**

కర్నూలు, మార్చి 16(శ్రీచక్ర):

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. శనివారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నగరంలోని చిన్న అమ్మవారి శాల వద్ద ఉన్న ఆయన విగ్రహానికి టి.జి భరత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు కృషి, త్యాగం వల్లే తెలుగు మాట్లాడే వాళ్లమంతా కలిసి ఉన్నామన్నారు. ఆయన ఆంధ్రరాష్ట్ర సాధన కోసం జన్మించిన మహనీయుడని కొనియాడారు. ఈయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక అధికారికంగా నిర్వహించేందుకు తాను చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా 58 అడుగుల విగ్రహం ఏర్పాటుతో పాటు, గన్నవరం విమానాశ్రయానికి పొట్టి శ్రీరాములు పేరు పెట్టే విధంగా పార్టీ అధినేతతో చర్చిస్తానని చెప్పారు. పొట్టి శ్రీరాములుకు తెలుగుదేశం ప్రభుత్వంలోనే సముచిత గౌరవం కల్పిస్తామన్నారు. ఇక ఎన్టీఆర్‌తో పాటు పొట్టి శ్రీరాములుకు భారతరత్న అవార్డులు రావాలన్నారు. రాబోయే టిడిపి, జనసేన, బీజేపీ ప్రభుత్వంలో ఇందుకోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు శేషగిరి శెట్టి, విఠల్ శెట్టి, మురళీ, నాగ వీరాంజనేయులు, చిన్న అమ్మవారి శాల సెక్రటరీ నంద కిషోర్, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ. 2 లక్షలు రుణమాఫీ చేయాలి

● **తహసీల్దార్ కు వినతి**

పెద్దకడబూరు, మార్చి 16 (శ్రీచక్ర) :



2023 ఖరీఫ్ లో వర్షాభావ పరిస్థితుల మూలంగా దెబ్బతిన్న పంటలకు తక్షణమే పంట నష్టపరిహారం రైతుల ఖాతాలకు జమ చేయాలని, రైతులు బ్యాంకులలో తీసుకున్న రుణాలను రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని శనివారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ సురేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి సత్యన్న మాట్లాడుతూ రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతు పక్షపాతి ప్రభుత్వం పేరుకు మాత్రమే సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పుకుంటున్నారని, ఆచరణలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 2023 ఇన్ పుట్ సబ్సిడీని సీఎం జగన్ బటన్ నొక్కి వారం కావస్తున్నా నేటికీ రైతుల బ్యాంకు ఖాతాలకు జమ కాలేదన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకొనేందుకు బ్యాంకు రుణాలను రూ. 2 లక్షలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే ఖరీఫ్ సీజన్ కు రైతులకు నాణ్యమైన సబ్సిడీ విత్తనాలు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్షులు నర్సింహులు, ప్రధాన కార్యదర్శి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలి





● **తహసీల్దార్ సురేష్ బాబు**

పెద్దకడబూరు, మార్చి 17 (శ్రీచక్ర) :

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని తహసీల్దార్ సురేష్ బాబు ఆదేశించారు. శనివారం పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ అధ్యక్షతన వీఆర్వోల సమావేశం జరిగింది. ఈ తహసీల్దార్ సురేష్ బాబు మాట్లాడుతూ మండలంలో ఎన్నికల నియమావళిని తూచా తప్పకుండా అమలు చేయాలని కోరారు. గ్రామాలలో రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయాలని సూచించారు. అలాగే గ్రామాలలో సచివాలయాల వద్ద, పాఠశాలల వద్ద, ఇతర ప్రభుత్వ ఆఫీసుల వద్ద రాజకీయ పార్టీల స్టిక్కర్లను పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. నేటి నుండే మండలంలోని గ్రామాలలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ రాజకీయ నేతలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మహేష్, ఆర్ఐ మహేష్, ఏఎస్ఓ వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కర్నూలులో పైలెట్ శిక్షణకు సన్నాహాలు

● **ఓరియంట్ ఫ్లైట్స్ కు గుర్తింపు**

కర్నూలు, మార్చి 16(శ్రీచక్ర):

కర్నూలులో పైలెట్ శిక్షణ ప్రారంభించేందుకు ఓరియంట్ ఫ్లైట్స్ కు గుర్తింపు లభించినట్లు ఓరియంట్ ఫ్లైట్స్ ఏవియేషన్ అకాడమీ చైర్మన్ ఆనంద్ జాకబ్ వర్గీస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్షిప్ తో శిక్షణ అందించేందుకు అకాడమీ ఆలోచిస్తోందని ఆయన తెలిపారు..యువత ఈ రంగంలోకి ప్రవేశించేలా ప్రోత్సహించడంతోపాటు, దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన రంగం ప్రయోజనాలను ఎక్కువ మంది యువత పొందేలా లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన వివరించారు.

కాడెద్దుల గిరిక లాగుడు పోటీలు

పెద్దకడబూరు, మార్చి 16 (శ్రీచక్ర) :

పెద్దకడబూరు మండల పరిధిలోని బాపురం గ్రామంలో వెలిసిన శ్రీ గంగాదేవి రథోత్సవం సందర్భంగా శనివారం పీఠాధిపతి శ్రీ బసలింగమ్మ అవ్వ ఆధ్వర్యంలో గ్రామస్థాయి గిరక లాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో చిన్నతుంళం, బాపురం గ్రామాల నుండి మొత్తం 12 జతల కాడెద్దులు పాల్గొన్నాయి. ఇందులో చెవుల ముక్కన్న చెందిన కాడెద్దులు 3300 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలువగా, చెవుల ముక్కన్న మరో కాడెద్దుల జత 3189 అడుగులు లాగి ద్వితీయ స్థానంలో నిలిచాయి. అలాగే ఎంపీటీసీ బడెమ్మ కుమారుడు చెవుల లక్ష్మన్న కాడెద్దులు 2896 అడుగులు లాగి తృతీయ స్థానంలో నిలిచాయి. కాడెద్దులు గిరక లాగుడు పోటీలలో విజేతలుగా నిలిచిన కాడెద్దుల రైతులకు పీఠాధిపతులు శ్రీ బసలింగమ్మ అవ్వ వరుసగా రూ. 11 వేలు, రూ. 8 వేలు, రూ. 5 వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు హనుమంతరెడ్డి, హనుమంతు, వీరేష్ గౌడ్, నరశింహమూర్తి, నరశింహులు, ఈరన్న, బోయ కడబూరి, చిన్న వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలను భయంతో కాకుండా ఇష్టంతో రాయాలి

పెద్దకడబూరు, మార్చి 16 (శ్రీచక్ర) :

టెన్త్ పరీక్షలను విద్యా ర్థులు భయంతో కాకుం డా ఇష్టంతో రాయాలని ప్రధానోపాధ్యాయులు ఉసేనప్ప హితవు పలి కారు. శనివారం పెద్ద కడబూరు మండల పరిధి లోని కల్లుకుంట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు టెన్త్ విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల అంటే భయపడకూడదని, ఆయా సబ్జెక్టులను ఇష్టంతో చదివితే తప్పకుండా విజయం సాధిస్తారని తెలిపారు. పరీక్షలకు పకడ్బందీగా సిద్ధపడాలని, ఆయా సబ్జెక్టులలో ఏవైనా అనుమానాలు ఉంటే ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం టెన్త్ పరీక్షలు రాసే విద్యార్థులకు పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ నాగేష్ పరీక్షలు రాసే కట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించిన హ్యూమన్ రైట్స్

జక్రాన్ పల్లి, మార్చి 16(శ్రీ చక్ర):

జక్రాన్ పల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయకుమార్ ఆదేశాల మేరకు, జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాలమనోహర్, సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ గంప హనుమా గౌడ్ మరియు డాక్టర్ సంపత్ గౌడ్ స్టేట్ చైర్మన్ సూచనల మేరకు నిజామబాద్ జిల్లా, జక్రాన్ పల్లి మండలం పరిధిలోనీ పడకల్ గ్రామంలో గల జిల్లా పరిషత్ హై పాఠశాల లో జిల్లా అధ్యక్షుడు బట్టి దత్తాద్రి గౌడ్ 10వ తరగతి పరీక్ష రాయబోతున్న విద్యార్థులు ధైర్యంగా ఉండాలని , మంచిగా చదువుకోవాలని బయపడ రాదని తెలిపారు. మంచి భవిష్యత్తు మీకు అందివ్వాలని మీ తల్లదండ్రులు మిపైన ఎన్నో ఆశలు పెట్టుకున్నరు. చదువు చెప్పిన ఉపాధ్యాయులకు , గ్రామానికి, పాఠశాలకు మండలంలోని మంచి పేరు రావాలని కోరారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో జక్రాంపల్లి మండల ఎడ్యుకేషనల్ చైర్మన్ కొప్పు రాజేందర్, సుర్బిర్యాల ప్రసాద్, మండల వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్ గారు మరియు సభ్యులు పాల్గొన్నారు.

సాగునీరు ఇవ్వాలని మత్స్యపురిలో రాస్తారోకో

వీరవాసరం, మార్చి 16 (శ్రీచక్ర) :

తక్షణం సాగునీరు అందించి పొట్టదశలో ఉన్న పంటపోలాలను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం ఆధ్వర్యంలో మత్స్యపురి గ్రామంలో శనివారం కౌలురైతులు రాస్తారోకో చేశారు. ఈసందర్భంగా కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు మాట్లాడుతూ మత్స్యపురి గ్రామంలో సాగునీరు అందక రెండు వందల ఎకరాల్లో పంట పొలాలు ఎండుపోతున్నయన్నారు. కొన్నిచోట్ల వరి సేలో ఎండిన మట్టిగడ్డలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు చింతా నారాయణ మూర్తి, గంటా బాబురావు మాట్లాడుతూ పంటనీరు అందక పోవటంతో గత ఇరవై రోజులుగా బోరు నీరు, చెరువుల్లో విడగొట్టిన నీరు పెట్టామని దీంతో పంట పొలాలు ఎరుపురంగు వచ్చాయని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణం అదికారులు రావాలని, సాగునీరు అందివ్వాలని డిమాండ్ చేస్తూ సమస్యను ఇరిగేషన్ ఏఇ వీ.సత్యనారాయణ, వ్యవసాయ శాఖ ఏఓ బిన్సీ బాబు దృష్టికి తీసుకెళ్లారు. వారు పంట భూములవద్దకు చేరుకుని పరిశీలించారు.వారు మాట్లాడుతూ రైతులకు నీరందేలా తగు చర్యలు తీసుకుంటామని, వీఆర్వో, లష్కర్, విఏఏ తో టీమ్ వేసి కాలువపై ఇంజన్లు ఆపేలా చర్యలు తీసుకుని సాగునీరు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కౌలురైతులు, రైతులు నిప్పులేటి వెంటేశ్వరావు,యాళ్ళ నాగ భాస్కరరావు, గుబ్బల సత్యనారాయణ, దేవిరెడ్డి సూర్యనారాయణ, ఇనుకొండ రాంబాబు, తెన్నెటి వెంకట్రావు, పుప్పాల రాజియ్య,గంటా వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య వర్తక సంఘ భవనంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

భీమవరం, మార్చి 16 (శ్రీచక్ర) :

అమరజీవి, పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా విజ్ఞాన వేదిక సేవా సంస్థ ఆధ్వర్యంలో భీమవరం ఒకటో పట్టణంలోని ఆర్యవైశ్య వర్తక సంఘ భవనం వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య వర్తక సంఘ భవనం కార్యదర్శి తటవర్తి బదరి మాట్లాడుతూ మద్రాస్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు అమర నిరాహార దీక్ష చేసి అమరులైన పొట్టి శ్రీరాములు త్యాగనిరతి భారత దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని, తెలుగు రాష్ట్రాల ప్రజలు వారికి ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది ప్రాణత్యాగం చేశారని, అనంతరం ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం అమర నిరాహార దీక్ష చేసి,ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పరుచూరి చిన నాగేశ్వరరావు, ఓలేటి శ్రీనివాస్ గుప్తా, జూలూరి వెంకటేష్, ఇందుకూరి శివాజీ వర్మ ,అరసవల్లి మణికంఠ వెంకటేష్, డాక్టర్ సివి రామన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎపిలో మే13న ఒకేదశలో ఎన్నికలు

న్యూఢిల్లీ, మార్చి 16 (శ్రీచక్ర) :

ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం తేదీలు ప్రకటించింది. సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏపీలో మే 13 న ఎన్నికల పోలింగ్ జరగనుండగా జూన్ 4 న కౌంటింగ్ జరగనుంది. ఏప్రిల్ 18న అధికారిక నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు ఏప్రిల్ 15 చివరి తేదీగా నిర్ణయించారు. 26 ఏప్రిల్ న నామినేషన్ల స్క్రూనిటీ జరగనుంది. అభ్యర్థుల ఉపసంహరణకు గడువు ఏప్రిల్ 29గా ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికలతో పాటు సార్వత్రిక ఎన్నికలకు సైతం తేదీలు ఖరారయ్యాయి. ఎలక్షన్ షెడ్యూల్ రావడంతో వెంటనే ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చింది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు ఈ కోడ్ వర్తించనుంది. రాజకీయ పార్టీలు, నేతలు ఎలక్షన్ కోడ్ ను తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది కాగా.. ఆంధ్రప్రదేశ్ లో గత అసెంబ్లీ ఎన్నికలు 2019లో జరిగాయి. వైసీపీ ఘన విజయం సాధించగా టీడీపీ ప్రతిపక్షానికి పరిమితమైంది. పూర్తి మెజారిటీతో అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ ఐదేళ్లు పదవిలో ఉన్నారు. దీంతో మరోసారి ఎన్నికల్లో గెలిచి రెండో సారి అధికారం చేపట్టేందుకు వైసీపీ ప్రయత్నాలు చేస్తుండగా.. టీడీపీ జనసేన బీజేపీలతో కూడిన కూటమి గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతోంది. ఫలితంగా ఈ ఏడాది జరిగే ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలు వాడీ వేడీగా సాగనున్నాయి.

ముగిసిన ఉచిత చదరంగం శిక్షణ శిబిరం

భీమవరం, మార్చి 16 (శ్రీచక్ర) :

భీమవరం పట్టణంలోని సెయింట్ మేరీస్ హై స్కూల్ నందు పశ్చిమగోదావరి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత చదరంగం శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ టి .విజయ మాట్లాడుతూ విద్యతోపాటు పిల్లల ఆసక్తి మేరకు వారికి వివిధ రంగాలలో శిక్షణ అందించడం ద్వారా వారు మేధావులుగా తీర్చేదిద్దబడతారని, ముఖ్యంగా చదరంగం ద్వారా మేధాశక్తితోపాటు,ఉన్నత విద్యకు అవసరమైన అపారమైన తెలివితేటలు సంక్రమిస్తాయని, తద్వారా ఉన్నత విద్యలో ముందుకు సాగుతారని అన్నారు. సంఘ సేవకులు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా సెయింట్ మేరీ స్కూల్ నందు సుమారు 400 మంది విద్యార్థిని, విద్యార్థులు ఉచిత చదరంగం శిక్షణ శిబిరంలో చదరంగం నేర్చుకున్నారని, పశ్చిమగోదావరి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో ఉచితంగా చదరంగం విద్యార్థులకు నేర్పుతున్నారని, నిర్వాహకులు మాదాసు కిషోర్ కు అభినందనలు తెలిపారు. నిర్వాహకులు మాదాసు కిషోర్ మాట్లాడుతూ ఇప్పటివరకు స్టేజ్ వన్ లో విద్యార్థులకు శిక్షణ అందించామని, చదరంగం బుక్ ద్వారా కూడా వారు మరి కొంత నేర్చుకోవచ్చని, ఈ శిక్షణా శిబిరాన్ని సహకరించిన సెయింట్ మేరీస్ స్కూల్ మేనేజ్మెంట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ పెదపాటి రవికుమార్ లు పాల్గొన్నారు.

ఎన్నికల నగారా మోగింది..రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగు పడింది



చింతూరు, మార్చి16(శ్రీచక్ర):

రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగడంతో ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చింది.దీంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమయింది.ఎన్నికల కోడ్ రావడంతో రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగు పడింది. మండల కేంద్రం చింతూరులోని ప్రధాన సెంటర్లో ఉన్న రాజకీయ నాయకుల విగ్రహాలకు పోలీస్ శాఖ అధికారులు,సిబ్బంది ముసుగు వేయడం జరిగింది. ఎన్నికల నియమావళి ప్రకారం పార్టీల జెండాలు,నాయకుల ఫ్లెక్సీలు రాజకీయ సంబంధిత పోస్టర్లను అధికారులు తొలగించే పనిలో పడ్డారు.చింతూరు ఎస్సై శ్రీనివాస్ చింతూరు ప్రధాన సెంటర్లో పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఎవరైనా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ శ్రీనివాస్ హెచ్చరించారు.

సమస్యలులేని నగరంగా తీర్చిదిద్దుతా

ఒకటో వార్డులో వార్డు భరోసా యాత్ర
సమస్యలు మొరపెట్టుకున్న వార్డు ప్రజలు
కర్నూల్ టీడీపీ అభ్యర్థి టీజీ భరత్

కర్నూలు, మార్చి 16(శ్రీచక్ర):

సమస్యలు లేని కర్నూల్ నగరంగా తీర్చిదిద్దుతానని కర్నూల్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. శనివారం ఒకటో వార్డు ఖండేరి, చిదంబరరావు స్ట్రీట్‌లో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల మేనిఫెస్టోతోపాటు ఆయన స్వయంగా రూపొందించిన ఆరు గ్యారంటీల కరపత్రాలను అందించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని తప్పకుండా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, తీగలను చూపించి ఈ సమస్యలు తీర్చాలని మొరపెట్టుకున్నారు. శుక్రవారం జమ్మిజట్టు వద్ద విద్యుత్ స్తంభం మండిపోయిన దృశ్యాలను చూసి భయాందోళనకు గురయ్యామని చెప్పారు. ఈ కరెంట్ తీగలను ఇలాగే వదిలిస్తే.. తమ ఇంటి వద్ద కూడా ఇదే పరిస్థితి ఉంటుందన్నారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ.. కర్నూల్ మొత్తం ఇలాంటి పరిస్థితి ఉందని, దీంతోపాటు ఇతర సమస్యలు చాలా ఉన్నాయని చెప్పారు. సరైన నాయకుడు లేకపోవడం వల్లే ప్రజలకు ఇన్ని ఇబ్బందులు ఉన్నాయన్నారు. కర్నూల్‌లో ఉన్న సమస్యలను పదేళ్ల నుంచి చూసి.. ఆరు గ్యారంటీలు రూపొందించినట్లు చెప్పారు. ఇవన్నీ పరిష్కరిస్తే ప్రజలకు ఇబ్బందులే ఉండవన్నారు. తనకు ఇంతవరకు ఎమ్మెల్యేగా అవకాశం రాలేదని.. ఒక్క అవకాశం ఇస్తే తన పనితీరు ఏంటో ప్రజలకి తెలుస్తుందన్నారు. పదేళ్లుగా అధికారంలో లేకపోయినా తమ టీజీ కుటుంబం ప్రజా సేవలోనే ఉందన్నారు. సేవ చేసే వారికి ప్రజల మద్దతు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, హమీద్ బాషా, రమీజ్, ఆయాత్ బి, ప్రభాకర్, మున్నా, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇంఛార్జీలు, జనసేన కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వీరవాసం మండలంలో సాగునీటి సమస్య లేదు

- ఇరిగేషన్ ఏ ఈ. వి. సత్యనారాయణ, ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా చర్యలుతీసుకున్నాం
- ఏఓ. బిన్సీబాబు

వీరవాసరం, మార్చి 16 (శ్రీచక్ర) :

వీరవాసరం మండలం నీటి పారుదల శాఖ ఏఈ వి. సత్యనారాయణ,మండల వ్యవసాయ అధికారి ఏఓ బిన్సీ బాబు మత్స్య పురి గ్రామ ఇరిగేషన్ టీం కలిసి మత్స్యపురి చివర పొలాలను పరిశీలించారు. పంట నీరు అందలేని పొలాలకు నీరు అందేలా చర్యలు చేపట్టారు. శనివారం మచ్చిపూరి గ్రామంలో అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి కాలువపై ఇంజన్లు ఆపేలా చర్యలు తీసుకుని ప్రతి పొలానికి నీరు అందేలా చర్యలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.

భీమవరం కోర్టుల పరిధిలో జాతీయ లోక్ అదాలత్ లో 227 కేసులు పరిష్కారం

- మీడియా, న్యాయవాదులు పోలీసులు సహకారం చాలా ఉంది.
- భీమవరం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 3వ అదనపు జిల్లా జడ్జి పి.శ్రీ సత్యాదేవి

భీమవరం, మార్చి 16 (శ్రీచక్ర) :

శనివారం స్థానిక కోర్ట్ లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 227 కేసులో పరిష్కరించినట్లు భీమవరం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 3వ అదనపు జిల్లా జడ్జి పి . శ్రీ సత్యాదేవి తెలిపారు. ప్రింటింగ్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వల్లనే అయా కోర్టులలో పెండింగ్ లో ఉన్న కేసులు రాజీ చేయడం జరిగిందన్నారు. విడాకుల కోసం కోర్ట్ ను ఆశ్రయించిన 2 కేసులలో ని భార్యాభర్తలు న్యాయమూర్తులు, న్యాయవాదులు కౌన్సెలింగ్ ఇవ్వడం వల్ల కలిసి జీవించడానికి ఒప్పుకొని విడాకుల కేసులను వెనక్కి తీసుకున్నారు. ప్యానల్ లాయర్స్ పారా లీగల్ వాలంటీర్లు, మీడియా సహకరించడం వల్లనే ఈ సారి ఎక్కువ కేసులు రాజీ చేసినట్లు తెలిపారు.ఈ అదాలత్ లో సివిల్ కేసులు...44, భీమవరం టౌన్, రూరల్, వీరవాసరం, ఉండి, పాలకోడేరు, కాళ్ళ, ఆకివీడు పోలీస్ స్టేషన్ లకు సంభందించిన క్రిమినల్ కేసులు -109, ఎక్సైజ్ కేసులు..20 మనోవర్తి కేసులు - 10 ,చెక్ బౌన్స్ కేసులు -25 బ్యాంక్ రికవరీ కేసులు- 9, బీసన్ల్ -10 కేసులు , మొత్తం.. 227 కేసులను ఉభయ పార్టీల కోరిక మేరకు రాజి చేసినట్లు 3వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి . శ్రీ సత్యా దేవి తెలిపారు. ఎక్సైజ్ కేసులలో కంపౌండింగ్ ఫీ, -చెక్ బౌన్స్ ప్రి లిటీగషన్ కేసుల్లో మొత్తం రూ.3 కోట్ల 35 లక్షల 7వేల ఐదు వందల ఎ9నభై రూపాయలకు అవార్డులను జారీచేసియున్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను 4 బెంచ్ లుగా ఏర్పాటుచేశారు. బెంచ్ అధికారులుగా న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జి బి . అప్పల స్వామి, 1వ అ. జూ. సివిల్ జడ్జి జి . సురేష్ బాబు 2వ అ. జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ 1%ర్% క్లాస్ డి . ధనరాజు,సభ్యులుగా పి. మాలతి లత, ఎం . శ్రీనివాసరావు, కె. నాగరాజు, వి. కరుణాకర రావు, బెంచ్ సభ్యులుగా వ్యవహరించారు. పోలీస్ అధికారులు మరియు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్రాంచ్ అధికారులు , సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు

- 24 గంటలలోపు ప్రభుత్వ కార్యాలయాలలో, వసతి గృహాలలో వివిధ రకాల పథకాలకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు, హెూర్డింగ్, బ్యానర్ లను తీసివేయాలి
- జిల్లా కలెక్టర్ డా జి.సృజన, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్

కర్నూలు, మార్చి 16(శ్రీచక్ర):

ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు, ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా జి.సృజన పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్‌తో కలిసి ఎన్నికల షెడ్యూల్‌పై జిల్లా కలెక్టర్ డా.జి.సృజన జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ శాసనసభకు, పార్లమెంట్ కు జరగబోయే ఎన్నికలకు సంబందించిన ఎన్నికల షెడ్యూల్ ఈరోజు అనౌన్స్ చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఏప్రిల్ 18వ తేదీన ఇవ్వనున్నారని, ఆ రోజు నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, ఏప్రిల్ 25 వ తేది నామినేషన్లు స్వీకరించడానికి చివరి తేదీ అని, ఏప్రిల్ 26వ తేదీన స్క్రూటినీ చేయడం జరుగుతుందన్నారు... ఏప్రిల్ 29 వ తేది నామినేషన్లు ఉపసంహరణ కు చివరి తేదీ అని తెలిపారు.. మే 13 వ తేదీన పోలింగ్ తేది కాగా, జూన్ 4వ తేదీన కౌంటింగ్ చేయడం జరుగుతుందన్నారు.. ఎన్నికల అనౌన్స్మెంట్ జరిగిన సమయం నుండి అంటే ఈరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిందన్నారు.. రానున్న 24 గంటల్లో అనగా రేపు మధ్యాహ్నం 3 గంటలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రభుత్వ వసతి గృహాలలో, వివిధ అసోసియేషన్లలో, ఉన్న వివిధ రకాల పథకాలకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు, హెూర్డింగ్, బ్యానర్, ఫ్లాగ్, ఫోటో లు అన్నిటిని తీసివేయాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా బహిరంగ ప్రదేశాలైనటువంటి బస్టాండ్లలో, రైల్వే స్టేషన్లలో, రైల్వే బ్రిడ్జిల వద్ద, ప్రభుత్వ బస్సులు, ఎలక్ట్రిక్ పోల్స్, మున్సిపల్ సమావేశ స్థలాల్లో అనధికార రాజకీయ ప్రకటనలు లాంటి గోడ రాతలతో సహా, పోస్టర్లను 48 గంటలకు తీసివేసి మోడల్ ప్రవర్తనా నియమావళిని అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటి నుండి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో అడ్వర్టైజ్మెంట్లను ప్రభుత్వ ఖర్చుతో ప్రసారం చేయకూడదన్నారు. ప్రసారం చేస్తే రాజకీయ పార్టీ లేదా అభ్యర్థి వ్యయం కింద పరిగణించడం జరుగుతుందన్నారు. అదే విధంగా అధికారిక వెబ్‌సైట్ లలో రాజకీయ నాయకులు, మంత్రుల యొక్క ఫోటోలను ఎన్నికల కోడ్ అమలులోకి ఉండే వరకు తీసివేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని ప్రభుత్వ సివిల్ శాఖల విభాగాలు సివిల్ వర్క్స్ ఏవి మొదలుపెట్టారు, ఇంకా ఏవి మొదలుపెట్టలేదనే వివరాలతో కూడిన నివేదికలను సిద్ధం చేసి 72 గంటలలోపు ఎన్నికల కమిషన్ వారికి పంపించాల్సి ఉంటుందన్నారు. మంత్రులు ఎవ్వరూ కూడా అధికారిక వాహనాలను ఉపయోగించడం ఉండదన్నారు. రాజకీయ పార్టీల మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించడం ఉండదన్నారు. ఇప్పటినుండి కరెంట్ బిల్లులు ఇచ్చే వాటిల్లో రాజకీయ నాయకుల బొమ్మలు ఉండకూడదన్నారు. పైలట్ కార్లు, ప్రభుత్వ అతిథి గృహాల్లో వసతి లాంటి సదుపాయం రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎవ్వరికీ ఇవ్వబడదన్నారు. ఎంపి ల్యాడ్/ ఎమ్మెల్యే ల్యాడ్ కింద అంబులెన్సు, వాటర్ ట్యాంక్ లు ఇచ్చి ఉంటే వాటి మీద ఎంపి, ఎమ్మెల్యే ల ఫోటోలు తీసివేయడం జరుగుతుందని, తీయడానికి రాణి పక్షంలో మూసివేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ నాయకుల ఎన్నికల ప్రచారాలలో, ర్యాలీలలో, సమావేశాల్లో గాని ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎవరు కూడా పాల్గొనకూడదనే డైరెక్షన్ ఎమ్ సిసి ద్వారా ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్ సిసి టీంలు కూడా అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పైన తెలిపిన అంశాలన్నీ అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. షెడ్యూల్ ప్రకారం నామినేషన్లకు తీసుకొనుటకు ఇప్పటికే రిటర్నింగ్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలో ఫైనల్ పబ్లికేషన్ తర్వాత నుండి ఇప్పటివరకు 20, 30,377 ఓటర్లు ఉన్నారని అందులో 10,01,971 మంది పురుషులు, 10,28,096 మంది స్త్రీలు ఉన్నారని, రాష్ట్రంలోనే అత్యధిక ఓటర్లు కర్నూలు జిల్లాలో ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు.అన్ని నియోజకవర్గాల్లో 1609 మంది సర్వీస్ వైస్ ఎలక్టర్స్, 85 ఏళ్లకు పై బడిన ఓటర్లు 10,005 మంది ఓటర్లు, పి డ్యూడి ఓటర్లు 4003 మంది ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, వీడియో సర్వీలియాన్స్ టీమ్, స్టాటిక్ సర్వీలియాన్స్ టీమ్, వీడియో గ్రాఫర్లను, ఎలక్షన్ ఎక్స్పెండిచర్ టీం లను నియమించడం జరిగిందని వారందరికీ శిక్షణ తరగతులను కూడా ఇవ్వడం జరిగిందని, సంబంధిత టీములన్ని మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ మెయింటెనెన్స్, ఎస్టాబ్లిష్మెంట్ కోసం పనిచేయడం జరుగుతుందన్నారు. ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలతో కలిపి మొత్తం 2204 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటికి సుమారుగా 17 వేల 800 మంది సిబ్బంది అవసరం ఉంటుందన్నారు. అందుకు తగిన విధంగా సిబ్బందిని సిద్ధం చేసుకోవడం జరిగిందని, ఎన్నికల కమిషన్ అనుమతులు ఇవ్వగానే ఎన్నికలకు సంబంధించి డ్యూటీలు, శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సెకండ్ ర్యాండమైజేషన్ చేసిన తర్వాత ఎన్నికల కొరకు ఇంటర్మీడియట్ డిస్పాచ్ సెంటర్లను ఇస్తామని, వివిధ నియోజకవర్గాలకు వివిధ డిస్పాచ్ సెంటర్ల నుండి ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందని, అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన రిసెప్షన్ సెంటర్లను, స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ హాళ్లను రాయలసీమ యూనివర్సిటీలో గుర్తించడం జరిగిందని ఎన్నికల కమిషన్ వారు ఎప్పుడు అడిగితే వారికి సంబంధిత ప్రతిపాదనలు పంపించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈరోజునుండి కొన్ని టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేస్తారని, ఎన్నికల కమిషన్ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1950 ఉన్నదని, కర్నూలు జిల్లాకు 1800 425 775 టోల్ ఫ్రీ నెంబర్, 08518-22015 అనే ల్యాండ్ లైన్ నెంబర్లు ఏర్పాటు చేయడం జరిగిందని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన ఎక్కడైనా జరిగినట్లయితే పై తెల్పిన నంబర్లకు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఎన్నికల సంఘం "నో రిపోల్ - జీరో వయోలెన్స్" అనే నినాదంతో ఎన్నికలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. గత ఎన్నికల్లో మన జిల్లాలో 76 శాతం పోలింగ్ జరిగిందన్నారు.. అందులో కర్నూలు, అదోనిలో పోలింగ్ శాతం తక్కువగా నమోదు కావడం జరిగిందన్నారు. స్వీప్ కార్యకలాపాల ద్వారా గత ఎన్నికల కంటే మెరుగ్గా పోలింగ్ శాతాన్ని పెంచే దిశగా దృష్టి సారించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా పోలింగ్ శాతాన్ని పెంచే దిశగా ఎన్నికల కమీషన్ కూడా అనే నినాదం ద్వారా యువ ఓటర్లు, పిడబ్ల్యూడి ఓటర్స్, మహిళ ఓటర్స్ లో చైతన్యం తీసుకొని రావడం ద్వారా పోలింగ్ శాతాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. విధానపరమైన తప్పులు జరగకుండా చూడడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గాను 3 కంపెనీల పారామిలటరీ భద్రతా బలగాలు జిల్లాకు రావడం జరిగిందన్నారు. సదరు భద్రతా బలగాలు మూడు సబ్ డివిజనల్లలో క్యాంప్ చేస్తూ రూట్ మార్చ్, ఫ్లాగ్ మార్చ్ చేయడం జరుగుతుందన్నారు. ఎన్ఫోర్స్మెంట్ కు సంబంధించి 7 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులను గుర్తించడం జరిగిందని అందులో తెలంగాణ (గద్వాల), కర్ణాటక (బళ్లారి, రాయచూరు) మనకు సరిహద్దులుగా ఉన్నాయన్నారు. చెక్ పోస్టుల ద్వారా మద్యాన్ని నియంత్రించడానికి గాను సిసి కెమెరాల ద్వారా లైవ్ ఫీడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేసుకొని పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. గత డిసెంబర్ నుంచి 13 వేల లీటర్ల ఎన్డిపిఎల్, 5 కోట్ల నగదు జప్తు చేయడం జరిగిందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను కూడా గుర్తించడం జరుగుతుందన్నారు. సివిల్ పోలీసుల వైపు నుంచి గత 6 నెలల నుంచి పల్లెలో పర్యటిస్తూ పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా కొన్ని చోట్ల ఇబ్బంది కలిగించే వారిని గుర్తించి బైండ్ ఓవర్ చేసేందుకు కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా కలెక్టర్, రెవెన్యూ శాఖ వారి సహకారంతో అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, సమాచార శాఖ ఉప సంచాలకులు జయమ్మ, మీడియా నోడల్ అధికారి వెంకటలక్ష్మమ్మ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టు కనీసం 2 % కూడా పూర్తి చేయలేదు

- మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య

ప్రొద్దుటూరు, మార్చి 16, (శ్రీచక్ర) :

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్ట్ కనీసం 2% కూడా పూర్తి చేయలేదని మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య విమర్శించారు. శనివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని గుర్తు చేశారు. జగన్ పాలన ప్రజా వేదిక కూల్చివేతతో ప్రారంభమైందని, కేవలం మాటలకే సంక్షేమం పరిమితమైందన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా కడప ఉక్కు ఫ్యాక్టరీ పూర్తి చేయలేదని, పోలవరం కనీసం 2 శాతం కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. సొంత తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ఏ ప్రభుత్వం వస్తే మేలు జరుగుతుందో ఆలోచించి ఓటేయాలని కోరారు. టిడిపి, బిజేపి, జనసేన కూటమి విజయంతో రామరాజ్యం రానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటశాల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు మార్తల ప్రవీణ్ కుమార్ రెడ్డి, చీమల రాజశేఖరరెడ్డి, జనసేన నాయకులు జిలాన్ బాష, సుంకర మురళీ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పేద ప్రజల ఆరోగ్య ఆసరా

- ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్



ప్రొద్దుటూరు, మార్చి 16,(శ్రీచక్ర) :

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పేద ప్రజల ఆరోగ్య ఆసరా లాంటివని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీరాములపేటలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో 8 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం సీఎం సహాయనిధి నుండి మంజూరు చేసిన సుమారు 14 లక్షల రూపాయల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రజలకు అయ్యే ఖర్చులను అన్నీ ప్రభుత్వమే భరిస్తోందని, పేద ప్రజల వైద్యానికి సీఎం జగన్ పెద్ద పీట వేస్తున్నారని వివరించారు.

37వ వార్డులో ఎమ్మెల్యే రాచమల్లు ఎన్నికల ప్రచారం

- ప్రజలు 100% వైసీపీకే మద్దతు
- ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు

ప్రొద్దుటూరు, మార్చి (శ్రీచక్ర):

ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 37వ వార్డులో శనివారం ఎమ్మెల్యే, వైసీపీ ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు తో పాటు ఆయన సతీమణి కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వైసీపీ పాలనలో జరిగిన సంక్షేమం, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యే గా, ఎంపీగా అవినాష్ రెడ్డి ని, సీఎంగా జగన్ మోహన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ సి. ఎస్. ఖాజామోహిద్దీన్ మాట్లాడుతూ 37వ వార్డులో ఎన్నికల ప్రచారంలో ప్రజా స్పందన అనూహ్యమన్నారు. ప్రజలు 100 శాతం వైసీపీ వెంటే వున్నారని తెలిపారు. 37వ వార్డులో 28కోట్ల సంక్షేమం, కోటి 50 లక్షల రూపాయల మేర అభివృద్ధి జరిగిందని వివరించారు. గతంలో ఎన్నడూ లేనంతగా ప్రొద్దుటూరు పట్టణంలో వైసీపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమం జరిగిందని, కావున తిరిగి ప్రజలు వైసీపీ ని ఆదరించాలని కోరారు.

తెలంగాణలో ఒకే విడతలో పార్లమెంట్ ఎన్నికలు

న్యూఢిల్లీ, మార్చి 16, (శ్రీచక్ర) :

తెలంగాణలో మొత్తం 17లోకసభ స్థానాలతోపాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి పోలింగ్ జరగనుంది. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో నిర్వహించ నుండగా తెలంగాణలో నాలుగో విడత పోలింగ్ జరగనుందని సిఇసి రాజీవ్ కుమార్ వెల్లడించారు. నాలుగో విడుతలో మే 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగనున్నది. 26న నామినేషన్ల పరిశీలన, 29 వరకు ఉపసంహరణకు గడువు ఇచ్చింది. 13న ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ ఉంటుందని ఈసీ వివరించింది.లోక్‌సభ ఎన్నికలు మొత్తం ఏడు విడత జరుగనుండగా.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో నాలుగో విడుతలో జరుగనున్నాయి. తొలి విడత ఏప్రిల్ 19న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఏప్రిల్ 26న రెండో విడత, మే 7న మూడో విడత, మే 13న నాలుగో విడుత పోలింగ్, 20న ఐదో విడత, 25న ఆరో విడత, జూన్ ఒకటిన ఏడో విడత పోలింగ్ జరుగుతుందని సీఈసీ తెలిపారు.

శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి సేవలో ఆకుపాటి

పామూరు, మార్చి 16 (శ్రీచక్ర) :

ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండలోని శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన పట్టణ రెండవ ఎంపీటీసీ, టిడిపి యువ నాయకులు ఆకుపాటి వెంకటేష్. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ శనివారం రోజు స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఆకుపాటి మొగిలిచర్లలో ప్రముఖ పారిశ్రామికవేత్త పూణే అన్నాస్ పీజీస్ అధినేత పాలేటి నరేంద్ర నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపిన ఆకుపాటి వెంకటేష్. ఈ కార్యక్రమంలో పలువురు ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర దంపతులు ఆకుపాటిని ఘనంగా సన్మానించారు.

అనాధల ఆత్మబంధు పేదల పాలిట పెన్నిధి చల్లా రాజగోపాల్ యాదవ్

ప్రొద్దుటూరు, మార్చి 16: (శ్రీచక్ర):

రాష్ట్ర బీసీ నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్, షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చల్లా రాజగోపాల్ యాదవ్ చేపడుతున్న అన్నదానానికి వారం వారం ఆదరణ పెరుగుతున్న సందర్భంగా శనివారం సందర్భంగా ప్రతి శనివారం 800 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, ఈసారి మరో 200 మందికి ఎక్కువగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 1000 మందికి ఎంతో రుచికరమైన సేమియా పాయసం, గీరైస్, దాల్చా, పెరుగన్నం, ఊరగాయ, మంచి రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని ప్రజలకు చల్లా రాజగోపాల్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పరోపకారం చేయడమే ఆనందమని తెలిపారు. ఈ సహాయం మరింత మందికి చేరాలనే సదుద్దేశంతో అన్నదానం ఎంచుకున్నాని వివరించారు. . ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం పట్టణ కోశాధికారి రామకృష్ణ రాజు, సీతంపల్లి రమణ, బంగి శివప్రసాద్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, సోమాపురం చక్రవర్తి, టైలర్ ప్రసాద్ రామయ్య గౌడ్, నేలటూరు దస్తగిరి, షరీఫ్, ఈశ్వర్ రెడ్డి, ఏసు నాథ్ రెడ్డి, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్ర వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్‌ను ప్రారంభించిన ఆదిమూలపు సురేష్

కొండేపి, మార్చి16 (శ్రీచక్ర) :

సింగరాయకొండ మండలం సోమరాజుపల్లి గ్రామంలో వై యస్ ఆర్ రైతు భరోసా కేంద్రం వై యస్ ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ ను ప్రారభించిన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు కొండపి నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ ఆదిమూలపు సురేష్ ఈ కార్యక్రమంలో మంత్రి సురేష్ తో పాటు వైస్సార్సీపీ నాయకులు యన్నాబత్తిన కార్తీక్ వైస్సార్సీపీ జిల్లా బీసీ సెల్ నాయకులు యన్నాబత్తిన వెంకటేశ్వర రావు (చిన్నా), సర్పంచ్ యన్నాబత్తిన సరోజ వేల్పుల మాలకొండయ్య ఎంపీటీసీ శీలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఉగ్ర గెలుపుకై ప్రత్యేక పూజలు నిర్వహించిన తడికమళ్ళ.

పామూరు, మార్చి 16 (శ్రీచక్ర) :

శ్రీ గోదాదేవి, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపుకై ప్రత్యేక పూజలు నిర్వహించిన కనిగిరి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు తడికమళ్ళ సుబ్బారావు కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ వరికుంటపాడు దగ్గర పెండ్యాల సూర్యనారాయణ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉగ్ర గెలుపుకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కనిగిరి నుంచి డాక్టర్ ఉగ్ర గెలుపు నల్లేరు మీద నడికేనని ఆయన అన్నారు.

టిడిపిలో చేరిన ఎంపీ మాగుంట

ఒంగోలు, మార్చి 16 (శ్రీచక్ర) :

ఒంగోలు వైకాపా ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఆయన కుమారుడు రాఘవరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. మంగళగిరి లోని ఎన్టీఆర్ భవన్లో పార్టీ అధినేత చంద్రబాబు కండువా కప్పి మాగుంటను తెదేపాలోకి ఆహ్వానించారు.వీరితో పాటు అద్దంకి వైకాపా నేతలు బాచిన కృష్ణచైతన్య, గరటయ్య, కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి తెలుగుదేశంలో చేరారు. మాగుంట రాకతో ప్రకాశం జిల్లా రాజకీయం తిరగబడిందని, దర్శి అభ్యర్థిని కూడా త్వరలో ప్రకటిస్తామని చంద్రబాబు తెలిపారు.

చంద్రబాబు సమక్షంలో టిడిపిలోకి దారపనేని

పామూరు, మార్చి 16 (శ్రీచక్ర) :

కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శనివారం తాడేపల్లిలోని మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు క్యాంపు కార్యాలయంలో చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఆయన వెంట కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మాగుంట రాఘవరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. చంద్రబాబు నాయుడు దారపనేనికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బాచీన చెంచు గరటయ్య, కృష్ణ చైతన్య, పాలేటి రామారావు తదితరులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. బైరెడ్డి జయరామిరెడ్డి, కావిటి వెంకట సుబ్బయ్య, మోరు పోయిన గంగరాజు యాదవ్, పోక నాయుడు బాబు, మట్లే రాహుల్ యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ మొహిద్దీన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అమరజీవికి ఘనంగా నివాళులు అర్పించిన టీడిపి జనసేన నాయకులు

ప్రకాశం జిల్లా బ్యూరో, మార్చి16 (శ్రీచక్ర) :

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగాపొట్టి శ్రీరాములు విగ్రహమునకు ఘనంగా సివియన్ రీడింగ్ రూమ్ దగ్గర ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహమునకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్ అద్దంకి శాసనసభ్యుడు గొట్టిపాటి రవికుమార్ జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు. రియాజ్ గారు మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు మరియు ఆర్యవైశ్య సంఘ నాయకులు మరియు ఆర్యవైశ్య సోదరులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని శ్రీ పొట్టి శ్రీరాములు కి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమం లో ఒంగోలు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పబ్బిశెట్టి భాస్కర్ ప్రధాన కార్యదర్శి పలివేటి పవన్ కోశాధికారి వేముల తిరుమల తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో పాదచారులకు కోసం చలివేంద్రం ప్రారంభం

ప్రకాశం జిల్లా బ్యూరో, మార్చి16 (శ్రీచక్ర) :

విఐపి ప్రీజర్ బాక్స్ నిర్వాహకులు కీలారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఒంగోలు ట్రంకు రోడ్డు రిమ్స్ హాస్పటల్ దగ్గర చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ అబ్బూరి రవీంద్రబాబు మాట్లాడుతూ ఎండాకాలం ప్రజలు ఇబ్బంది పడకుండా రిమ్స్ హాస్పిటల్ కి వచ్చే రోగులకు ప్రజలకు అనువుగా ఉండే విధంగా రిమ్స్ హాస్పటల్ దగ్గర చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మానవత్వంతో కూడిన మంచి కార్యక్రమం అని నిర్వాహకులను అభినందించారు. ఈ చలివేంద్రం ప్రారంభ కార్యక్రమం లో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు. శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి .రెడ్ క్రాస్ మహిళా విభాగం నాయకురాలు కోసూరి శ్రీదేవి. వడ్డెంపూడి సుజాత రావు. చిక్కాల కిరణ్ కుమార్ పాల్గొని మజ్జిగ మంచినీళ్లు ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ విజయ్ కుమార్ చలివేంద్రం ప్రారంభించి ఎండాకాలం ప్రజలు కు మజ్జిగ మంచినీళ్లు ఏర్పాటు చేసి ఎండకు ఇబ్బంది పడుతున్న ప్రజల దాహార్తిని తీరుస్తున్న మీకు అభినందనలు అని తెలిపారు. ఈసేవ కార్యక్రమంలో దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ .డాక్టర్ మొగిలి దేవా నత్తల శ్రీనివాసరావు తో పాటు విజయ్ కుమార్ మిత్రులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించిన దోస్తీ ఫౌండేషన్

ప్రకాశం జిల్లా బ్యూరో, మార్చి16 (శ్రీచక్ర) :

దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో గ్రంథాలయ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆర్థిక సహాయంతో ఒంగోలు నగరంలోని పివిఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఇరవై మంది విద్యార్థులకు గ్రంథాలయ సభ్యత్వం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాత మహబూబ్ మాట్లాడుతూ సభ్యత్వం తీసుకొనడం వలన వారికి నచ్చిన పుస్తకాలు ఇళ్ళకు తీసుకువెళ్లి చదువుకోవచ్చని, గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు ఉన్నాయని, చదువు వల్ల మాత్రమే సమాజంలో మనిషికి విలువ వస్తుందని, స్కూల్ అయిపోయిన తర్వాత సాయంత్రం వేళల్లో ఒక గంట, ఆదివారాలు మరియు ఖాళీ సమయాలలో గ్రంథాలయంనకు వచ్చి పుస్తకాలు చదువుకోవాలని తద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని తెలియజేశారు. ఇరవై మంది విద్యార్థినీలకు గ్రంథాలయ సభ్యత్వ రుసుము మరియు వారికి పెన్నులు, పండ్లు. బిస్కెట్లు ఉచితంగా ఇచ్చి ప్రోత్సహించిన దాత మహబూబ్ కు పత్రికాముఖంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం తరపున జిల్లా సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి. ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు. నున్న ఆంజనేయులు. విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి. పేరయ్య, నత్తల శ్రీనివాసులు. డాక్టర్ మొగిలి దేవా గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



5 కోట్ల నిధులు మంజూరుకు అర్హత సాధించిన కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల

కనిగిరి, మార్చి16 (శ్రీచక్ర) :

కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పిఎం ఉష (ప్రధానమంత్రి ఉన్నత విద్యా పథకం) కింద ఐదు కోట్ల నిధులు పొందుటకు అర్హత పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే ఉషారాణి తెలిపారు. ఈ నిధులతో కళాశాలలో మరిన్ని తరగతుల టాయిలెట్స్ ప్రహరీ హాస్టల్ ఆడిటోరియం రన్నింగ్ ట్రాక్ నిర్మిస్తామని ఆమె తెలిపారు. ప్రభుత్వ నిధులు మంజూరుకు సహకరించిన కళాశాల విద్యా కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ కు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రకాశం జిల్లాలో ఈ పథకానికి అర్హత పొందిన ఏకైక కళాశాల అని ఆమె తెలిపారు. ఈ పథకము ద్వారా కళాశాలలో ఆధునిక వసతులు సమకూరుస్తాయి కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు కళాశాల అభివృద్ధి కమిటీ విద్యార్థులు ఆనంద వ్యక్తం చేశారు. 2024 -25 విద్యా సంవత్సరానికి సంబంధించిన బిఏ బీకాం బీఎస్సీ కంప్యూటర్స్ గ్రూపుల నందు అడ్మిషన్లు జరుగు తున్నాయన్నారు. కనుక ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కళాశాల ప్రిన్సిపల్ ఉషారాణి మరియు అధ్యాపకులు తెలియజేశారు.

ఎన్నికల్లో హింసకు తావు లేకుండా చర్యలు

- భద్రత దృష్ట్యా కొన్ని చోట్ల డ్రోన్లతో నిఘా
- 10.5 లక్షలకు పైగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి16(శ్రీచక్ర):

ఈసారి ఎన్నికల్లో హింసకు తావు లేకుండా చూస్తామని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు. ఈ క్రమంలో మూడేళ్లకు పైగా ఒకే చోట ఉన్న పోస్టులను మార్చాలని జిల్లా మెజిస్ట్రేట్‌కు కఠిన ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. భద్రత దృష్ట్యా కొన్ని చోట్ల డ్రోన్లతో నిఘా కూడా ఉంచనున్నట్లు స్పష్టం చేశారు. గత కొన్ని ఎన్నికల్లో కోర్టు కేసులు తగ్గుముఖం పట్టాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు. తప్పుడు వార్తలపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అంతేకాదు గత ఎన్నికల్లో రూ.3400 కోట్ల నగదు స్వాధీనం చేస్తున్నామని, ఇది 837 శాతం ఎక్కువ అని చెప్పారు. ఈ నేపథ్యంలో 1.5 కోట్ల మంది పోలింగ్ అధికారులు, భద్రతా సిబ్బందితో ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. దీంతోపాటు 4 లక్షల వాహనాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. అయితే ఈసారి ఎన్నికల కోసం 10.5 లక్షలకు పైగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇదే సమయంలో 55 లక్షలకు పైగా ఈవీఎంలను ఉపయోగించనున్నట్లు పేర్కొన్నారు. దేశంలో 100 ఏళ్లు పైబడిన ఓటర్లు 2 లక్షలకు పైగా ఉన్నారని ప్రధాన ఎన్నికల కమిషనర్ చెప్పారు. 85 ఏళ్లు పైబడిన ఓటర్లు తమ ఇళ్లకు వెళ్లి ఓటు వేపిస్తామని చెప్పారు. ఈసారి దేశంలోనే తొలిసారిగా 85 ఏళ్లు పైబడిన ఓటర్లు, 40శాతం కంటే ఎక్కువ ఉన్నట్లు చెప్పారు. అయితే ఈ ఓటర్లకు ఫారమ్‌లు పంపి ఇంటి వద్ద నుంచి ఓటు వేసే విధానాన్ని అమలు చేయనున్నట్లు మొత్తం ఏడు దశల్లో దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించబడతాయని స్పష్టం చేసింది. ఇకపోతే తమతమ నియోజకవర్గాల్లో ఎవరు పోటీ చేస్తున్నారు? ఆ అభ్యర్థి చరిత్ర ఏంటి? క్రిమినల్ రికార్డ్ కలిగి ఉన్నాడా? అనే వివరాలను తెలుసుకోవడానికి 'నో యువర్ క్యాండిడేట్ అనే అప్లికేషన్ ఓటర్ల కోసం అందుబాటులోకి ఉందని రాజీవ్ కుమార్ తెలిపారు. ఆ అభ్యర్థుల ఆస్తుల దగ్గర నుంచి కేసుల వివరాల దాకా.. ప్రతి విషయం అందులో ఉంటాయని తెలిపారు. ఒకవేళ ఓ అభ్యర్థి క్రిమినల్ రికార్డ్ కలిగి ఉంటే.. ఆ వివరాలను అతను తప్పకుండా న్యూస్ పేపర్లు, టీవీలకు మూడుసార్లు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. అలాగే.. క్రిమినల్ రికార్డ్ కలిగిన అభ్యర్థిని ఏ ఆధారంగా ఆయా నియోజకవర్గాల్లో పోటీకి రంగంలోకి దింపాలన్న వివరణ రాజకీయ పార్టీలు ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పారు.

జాతీయ లోక్ అదాలత్‌లో 30 కేసులు పరిష్కారం



కనిగిరి, మార్చి16 (శ్రీచక్ర) :

కనిగిరి కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. కనిగిరి కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 30 కేసులు పరిష్కారం అయినట్లు జూనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె.భరత్ చంద్ర తెలిపారు. సంవత్సరం కిందట కుటుంబ కలహాలతో కేసులు పెట్టుకొని విడిపోయిన భార్యాభర్తలు ఈరోజు జరిగిన లోక్ అదాలత్ లో ఇరువురు రాజీ పడి ఒకటై నారు. ఈ లోక్ అదలాత్ వలన మా కుటుంబానికి మేలు జరిగినదని మా సమస్యలకు పరిష్కారం చూపి మా కుటుంబాన్ని కలిసి ఉండేటట్లుగా చేసిన కోర్టువారికి,పోలీస్ వారికి ధన్యవాదములు తెలిపారు. ఈసందర్భంగా క్రిమినల్ కేసులు 21, సివిల్ కేసులు6,భరణం కేసులు 3 ఇరువర్గాల వారిని రాజీ కుదిర్చి పరిష్కరించినట్లు జడ్జి తెలిపారు. కక్షలు, కార్పణ్యాలకు వెళ్లకుండా రాజీ మార్గంలో వెళ్లి రాజ మార్గాన్ని అనుసరించాలని జడ్జి కె.భరత్ చంద్ర సూచించారు. చిన్న పొరపాటు క్షణికావేశం కారణంగా గొడవలు,మనస్పర్థలు పెట్టుకొని కేసులు దాకా వెళ్ళి కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోవడమే కాకుండా ,ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనంతరం చట్టాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో కనిగిరి కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, ప్యానల్ న్యాయవాదులు,పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు,న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది ఉన్నారు.

మా గుంట టిడిపి చేరిక లోపాల్గొన్న బెల్లం సత్యనారాయణ

కొండేపి, మార్చి16(శ్రీచక్ర) :

జరుగుమల్లి మండలం ఉండవల్లిలో టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆయన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి టిడిపిలో చేరారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో జరుగుమల్లిమండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్టీకి రాజీనామా. చేసి ఎంపీటీసీ భర్త మాజీ ప్రకాశం జిల్లా డీసీఎం ఎస్ బెల్లం సత్యనారాయణ మా గుంట అనుసరుడు మాగుంటతో టిడిపిలో చేరారు.

కాంగ్రెస్ పార్టీతోనే దేశ భవిష్యత్తు

- మేకా శ్యాంప్రసాద్

చీరాల, మార్చి 16(శ్రీచక్ర) :

కాంగ్రెస్ తోనే దేశ భవిష్యత్తు ముడిపడి ఉందని ఆ పార్టీ నాయకులు మేకా శ్యాంప్రసాద్ అన్నారు. చీరాల పట్టణంలోని కారంచేడు గేటు వద్ద అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి అనంతరం కారంచేడు మృతివీరుల రుదిర క్షేత్రం వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...న్యాయ చైతన్య యాత్ర శనివారం ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ పార్టీ వాదిగా కాంగ్రెస్ సందేశాన్ని సామాజిక న్యాయం కోసం ఆర్థిక న్యాయంకోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ సందేశాన్ని బలంగా ప్రజలకు వినిపించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేక హోదా రాకుండా ఒక్క విభజన హామీ కూడా ఇవ్వకుండా గత ప్రభుత్వం ఇప్పుడున్న ప్రబుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం బీజేపీ కూడా ఆంధ్రప్రదేశ్ కి న్యాయం చేయలేదు అన్నారు. ఈ అన్యాయాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే ఆంధ్రప్రదేశ్ కి న్యాయం జరుగుతుందనే సందేశము తో ఈ యాత్ర ప్రారంభించామన్నారు. రానున్న ఎన్నికలలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీతో గెలుస్తుందన్నారు. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆదరణను పొందుతుందని గుర్తు చేశారు. బాపట్ల పార్లమెంట్ తరఫున ఎంపీ అభ్యర్థిగా తన పేరు పరిశీలనలో ఉందని,అవకాశం వస్తే ప్రజలందరి మద్దతుతో అఖండ మెజార్టీతో గెలుస్తానని హామీ ఇచ్చారు. చీరాల ప్రాంతానికి చెందిన తనకి ఈ ప్రాంత పరిస్థితులపై పూర్తి అవగాహన ఉందన్నారు. దళిత వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ కు ఓటు వేస్తేనే సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు,సుందర్ రావు,నవీన్ మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడు మండలంలో టిడిపిలోకి భారీగా చేరికలు

కందుకు, మార్చి16(శ్రీచక్ర) :

కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని హరిజనపాలెం, చైతన్య నగర్, చిన్న పల్లెపాలెం, అలగాయపాలెం గ్రామాలలో ఈరోజు తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. ఈ గ్రామాలలో భారీ సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టి టిడిపి- బిజెపి- జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఇంటూరి. నాగేశ్వరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యారు. నాగేశ్వరరావు వారందరినీ సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తూ స్వాగతం పలికారు. మీ అందరికీ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని, రాబోయే ప్రభుత్వంలో అందరికీ న్యాయం చేస్తామని, ఎప్పుడు ఏ కష్టం వచ్చినా తను నేరుగా కలవచ్చని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నా ప్రసాద్ నాయకులు పోలుబోయిన శ్రీనివాసులు, చిట్టా బంగారు రెడ్డి మెట్టా శ్రీనివాసులురెడ్డి, వాయిల శీను, వల్లభుని రమణయ్య, నాయుడు కోటయ్య, యరమల వాసు, నాళం సుధ, మద్దెల శ్రీధర్, కొల్లి రమణయ్య, తేజ, వెంకటరమణయ్య మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

శ్రీనివాసుని సన్నిధిలో వరికూటి చిరంజీవి దంపతులు ప్రత్యేక పూజలు

పామూరు, మార్చి16 (శ్రీచక్ర) :

పెండ్యాల సూర్యనారాయణ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ గోదాదేవి ,పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, శ్రీ వెంకటరమణ స్టీల్ అండ్ హార్డ్వేర్ అధినేత వరికూటి చిరంజీవి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు పెండ్యాల సూర్యనారాయణ స్వామివారి చిత్రపటాన్ని తీర్థ ప్రసాదాలను వరికూటి దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా వరికూటి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానం లేని లోటును పెండ్యాల సూర్య నారాయణ తీర్చారని ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు.

శ్రీ శ్రీ జగదాంబ అమ్మవారి 67వ వార్షికోత్సవాలు ప్రారంభించిన పోలవరం శాసనసభ్యులు

జీలుగుమిల్లి, మార్చి 16 (శ్రీచక్ర) :

జీలుగుమిల్లి లో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ జగదాంబ అమ్మ వారి 67వ వార్షికోత్సవ ఉత్సవాలను ఘనంగా ప్రారంభం చేసిన పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం.బాలరాజు వారు మాట్లాడుతూ ఎంత పవిత్రగా ఘనంగా ప్రతి సంవత్సరం శ్రీ జగదాంబ అమ్మవారి ఉత్సవాలు జరుగుతుందని కోరికలను తీర్చే తల్లి దీవెనలు భక్తులందరూ పొందాలని వివిధ గ్రామాల నుంచి వచ్చే భక్తులు యువకులు స్థానికంగా ఉన్న వివిధ సంఘం నాయకులు యువకులు పాల్గొని భక్తులందరూ శ్రీ జగదాంబ అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కక్కరాల రామారావు, కొప్పుల నాగరాజు, వెంకటేశ్వరరావు, చిరు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సమీకృత వ్యవసాయంతో ఆర్థిక స్వావలంభన

- ఐసిఏఆర్ - సిటిఆర్ఐ డైరెక్టక్ డా. మాగంటి. శేషు మాధవ్

జీలుగుమిల్లి, మార్చి 16 (శ్రీచక్ర) :

ఐసిఏఆర్– కేంద్ర పొగాకు పరిశ్రధనా సంస్థ – జీలుగుమిల్లి లో దళిత మరియు గిరిజన ఉప ప్రకాళిక 2023–2024) భాగంగా సమీకృత వ్యవసాయం" భూ సార పరీక్షల ఆవశ్యకత ల పై అవగాహన కార్య క్రమాలను సి టి ఆర్ ఐ ఆర్ఎస్ హెడ్ డా. వై . వి.సుబ్బయ్య గారి అధ్యక్షతన నిర్వ హించారు. ఈ కార్యక్ర మాలకు విచ్చేసిన సి టి ఆర్ ఐ & డైరెక్టర్ డా. మాగంటి. శేషు మాధవ్ చిన్న, సన్న కారు రైతులకు సమీకృత వ్యవసాయం తోనే ఆర్థిక మేలు జరుగుతుందని తెలిపారు. సమీకృత వ్యవసాయ విధానం లో పంటల సాగుతో పాటు పశు సంపద వల్ల కలిగే లాభాలు, పశువుల ఎరువుల వల్ల పంటలకు, పంటల సాగులో) వచ్చే పశువుల ఆహార వినియోగాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ భూసార పరీక్షల ఆధారం గా వ్యవసాయం లో రసాయన ఎరువుల వినియోగం ఉండాలని, తక్కువ ఖర్చుతో అధిక దిగుబుడులను సాధించాలని కోరారు. డా. వై.వి సుబ్బయ్య మాట్లాడుతు వ్యవసాయంలో పశువుల ఉపయోగాలు, మనవ జీవితం లో ఆహారపు విధానం,పశువులతో ముడిపడి ఉన్న విషయాలను రైతులకు వివరిం చారు. పశు సంవర్ధక విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ ఎమ్. సాయి బుచ్చారావు మాట్లాడుతు పశు పోషణ లో తీసుకోవల్సిన జాగ్రత్తలను, పశువులలో పాల దిగుబడికి ఇవ్వవల్సిన పోషకాల దానాల గురించి రైతులకు వివరించారు. డా ఎల్.కె. ప్రసాద్ మాట్లాడుతూ భూ సార పరీక్షల ద్వారా నేల గుణ గణాలను తెలుసుకొని నేల స్వభావం ఆధారంగా పంటల సాగు విధానాన్ని రైతులకు వివరించారు. డా. పూర్ణ బిందు మాట్లాడుతు భూ సార పరీక్షల కోసం మట్టి నమూనా సేకరించే విధానాన్ని రైతులకు తెలియజేశారు. మట్ట సేకరణ విధానం పై కరపత్రాన్ని" ఈ కార్యక్రమం లో విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో 100 మంది దళిత రైతులకు గడ్డ పలుగు,పార మరియు 50 మంది గిరిజన రైతులకు 50 కిలోల పశువుల దాణా బస్తాలను ఉచితంగా అందజేశారు. ఈ కారక్రమం లో సిటిఆర్ఐ సిబ్బంది రమేష్,ప్రభు,మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో రేసు గుర్రాలు.. గెలుపు ఎవరిది.?

ఆత్మకూరు నియోజకవర్గం, మార్చి 16 (శ్రీచక్ర) :

ఈ నియోజకవర్గంలో రెండు పార్టీలకు సంబంధించి అభ్యర్థుల పేర్లు ఖరారు కావడంతో ఈ ఎన్నికలలో రేస్ గుర్రాల మధ్య పోరు మొదలైందనే చెప్పవచ్చును. ఇప్పటివరకు సిట్టింగ్ ఎమ్మెల్యేగా తిరుగులేని విజయం సాధిస్తూ మేకపాటి విక్రమ్ రెడ్డి ముందుకు కొనసాగుతూ ఉన్నారు. ఈ నియోజకవర్గంలో బలమైన అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఆత్మకూరు నియోజకవర్గానికి ఆనం రామ్ నారాయణ రెడ్డి పేరును ఖరారు చేయడం జరిగింది. ఆ ఇద్దరూ నాయకులు బలాబలాలు తేల్చాలంటే ఓటు హక్కుతో తీర్పు ఇవ్వాల్సి ఉంది. మేకపాటి విక్రమ్ రెడ్డికి ఈ నియోజకవర్గంలో సొంత నిధులు ఖర్చు చేయడమే కాక అభివృద్ధి పనులు చేయించడం జరుగుతుందని ప్రజలు తమకే ఓటు వేస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆనం రామనారాయణ రెడ్డి మాత్రం ప్రజలు జగన్మోహన్ రెడ్డి పాలనలో విసుగు చెంది కొత్త ప్రభుత్వాన్ని తెలుగుదేశం పార్టీని కోరుకుంటున్నారని ఆయన అంటున్నారు. ఈ నియోజకవర్గంలోని మేకపాటి కుటుంబయుకులకు కంచుకోట అనని చెప్పవచ్చును. మేకపాటి కి ఈ మండలంలో ఎన్నికల సమయంలో వచ్చే మెజారిటీ వల్లనే వాళ్లు గెలుపు రాజకీయ నాయకులు భావిస్తున్నారు. రాజకీయంలో పెద్దలు ఆనం రామనారాయణ రెడ్డి ఈ నియోజకవర్గంలో బంధుత్వాలు ఎక్కువ ఉన్నాయని వారంతా కలిసి వచ్చి ఆయనకు సహకారం అందిస్తే గెలుపు తనదేనని భావిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పాలన సాగిన సమయమున ఈ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఆనం నారాయణరెడ్డి భారీ ఎత్తున చేసినారని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం వస్తున్నారు అంటే మేకపాటి విక్రమ్ రెడ్డి కూడా సరైన సమాధానం ఇవ్వగల వ్యక్తి ఆనం రామ్ నారాయణ రెడ్డి అని స్థానికులు తెలుపుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఎన్నికలు జరిగేంతవరకు అభ్యర్థులు విజ విజయం ఎవరిని వరిస్తుందో లేచి చూడాల్సి ఉంది.

ఎన్నికల కోడ్ అమలు చేస్తున్న రెవెన్యూ అధికారులు

ఆత్మకూరు నియోజకవర్గం, మార్చి 16 (శ్రీచక్ర) :

ఆంధ్రప్రదేశ్‌లోని ఎలక్షన్ కోడ్ అమల ల్లోకి రావడంతో రెవెన్యూ అధికారులు చకచకా అంటూ వారి పనులు వాళ్ళు చేసుకుంటూ ముందుకు పోతున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాలలో. బస్టాండు సెంటర్లలో రైల్వే స్టేషన్లలో విద్యుత్ స్తంభాలకు పై నాయకుల పోస్టర్లు తొలగించాలని ఆదేశాలతో రెవెన్యూ అధికారులు తొలగిస్తున్నారు. ప్రజాధనంతో పత్రికలు టీవీలలో ఇచ్చే ప్రకటనలు నిలిపివేయాలని ఆదేశించారు. వివిధ రకాల ప్రభుత్వపరంగా ఇచ్చే పథకాలకు సంబంధించి కరపత్రాలు కానీ అధికారుల వెబ్సైటు నుంచి ప్రజా ప్రతినిధుల ఫోటోలు తో సహా తొలగించాలని ఆదేశించడం జరిగింది. ప్రజా ప్రతినిధులకు వాహనాలు వినియోగం నిలిపివేయాలి అని ఆదేశించారు. అధికారుల బదిలీలు నిషేధించాలని ఎన్నికల అధికారులు ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా ఎన్నికల ప్రచారాలలో పాల్గొన రాదని అలా పాల్గొన్న యెడల వారిని విధుల నుండి తొలగించడం జరుగుతుందని ఎన్నికల కమిషన్ ఆదేశించినట్లు సమాచారం తెలుస్తుంది. ఈ నిబంధనలకు సంబంధించి రెవెన్యూ అధికారులు, హుటాహుటిన ఎన్నికల ఆదేశాల మేరకు ఫ్లెక్సీలను తొలగించడం జరుగుతుంది. ఎన్నికల కోడ్ కు సంబంధించి పలుచోట్ల జాతీయ రహదారి పక్కన ప్రచారాలు తెలిపే ఫ్లెక్సీలను తొలగిస్తున్నట్లు తెలుస్తుంది. ఎన్నికల షెడ్యూల్ మార్చి 16 నుండి అమలు అవుతుందని ఎన్నికల కమిషన్ వెల్లడించారు నోటిఫికేషన్ ఇన్ ఏప్రిల్ 18న విడుదల చేయటం జరుగుతుందని అన్నారు. నామినేషన్ చివరి తేదీ ఏప్రిల్ 25. నామినేషన్ పరిశీలన 26. నామినేషన్ ఉపసంహరణ ఏప్రిల్ 29. ఎన్నికలు మే 13వ తేదీన జరుగుతాయని. జూన్ 4న ఫలితాలు వెల్లడిస్తామని ఎన్నికల కమిషన్ ప్రకటించినట్లు రెవెన్యూ అధికారులు తెలియపరిచారు.

ఆత్మకూరులో ప్రారంభమైన ఎన్నికల నిబంధనలు

ఆత్మకూరు నియోజకవర్గం, మార్చి 16 (శ్రీచక్ర) :

దేశవ్యాప్తంగా జరుగుతున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయాల మేరకు ఎన్నికల కోడ్ దేశవ్యాప్తంగా వర్తింపు నేపథ్యంలో నెల్లూరు జిల్లా ఆత్మకూరులోని మున్సిపాలిటీ పరిధిలోని విగ్రహాలకు మూసుగులు కప్పి ఎన్నికల నిబంధనలు అమలు పరుస్తున్నామని చెప్పకనే చెబుతున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు 50 వేలకు మించి వాహనాల్లో వ్యక్తుల వద్ద ఉన్నప్పుడు తగిన రసీదులు లేకపోతే ధనాన్ని స్వాధీనం చేసుకునే అవకాశాలు ఉన్నాయని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వ కార్యాలయాలలో రాజకీయ నాయకుల ఫోటోలకు ముసుగులు వేయాలని, రాజకీయ నాయకులకు అధికారులు గతంలో ఇస్తున్న ప్రాధాన్యత ఇకమీదట అమలు కాదని ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషన్ నిబంధన లోబడి పని చేయాల్సిన అవసరం ఉందని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది.

సేంద్రీయ రసాయనాలతో చేసిన ఆకుకూరలు తినండి యోగా మాస్టర్ రాజా

గూడూరురూరల్, మార్చి 16 (శ్రీచక్ర) :

పురుగు మందులు ఉపయోగించుకుండా, సేంద్రియ ఎరువులతో తయారు చేసిన తినడం ద్వారా ఆరోగ్యం బాగుంటుంది అని తిరుపతి జిల్లా గూడూరు యోగా మాస్టర్ రాజా తెలిపారు. తన యోగా శిష్యుడైన తులసి రామ్, గూడూరు డివిజన్ లోని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సేంద్రీయ ఎరువులతో పాలకూర, తోటకూర, మరి కొన్ని రకాల ఆకుకూరలను చిల్లకూరు వినాయక గుడి దగ్గర ఏర్పాటు చేసిన కోకోలు గార్డెన్ లో పండించడం జరిగింది. ఈ ఆరోగ్య కరమైన ఆకుకూరలు అందరికీ అందుబాటుధరలలో లభిస్తాయి అని, ప్రజలు వీటిని ఆహారం లో తీసుకోవడం ద్వారా ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు. ఈ ఆకుకూరలు కావలసిన వారు కింద ఫోన్ నెంబర్ లో సంప్రదించండి లేదా కోకోలు గార్డెన్, చిల్లకూరు వినాయక గుడి దగ్గర లో అయినా సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమం లో యోగా శిక్షకులు నరసింహులు, భాస్కర్, వ్యాయామ క్రీడాకారుడు వెంకటేశ్వర్లు(బాబు)సల్మాన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎంపీ, పోలవరం ఎమ్మెల్యే సీట్లుపై హర్షం వ్యక్తం చేసిన జీలుగుమిల్లి నాయకులు కార్యకర్తలు

జీలుగుమిల్లి, మార్చి 16 (శ్రీచక్ర) :

ఏలూరు పార్లమెంటు నియోజవర్గం కారుమూరి సునీల్ కుమార్ కి, పోలవరం నియోజవర్గం ఎమ్మెల్యే గా తెల్లం రాజ్యలక్ష్మికి కేటాయించడంతో జీలుగుమిల్లి మండలం వైఎస్ఆర్సిపి మండల ప్రెసిడెంట్ చందా ప్రసాద్, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ... ఎంపీని, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి సీఎంకి బహుమతిగా ఇస్తామని తెలిపారు.

శంఖారావం సూపర్ 6 పథకాల గురించి ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో జస్వంత్ కుమార్

గూడూరు, మార్చి 16(శ్రీ చక్ర):

గూడూరు పట్టణం సంఘం థియేటర్ నుండి హాస్పిటల్ రోడ్ మీదుగా నాయకులు, యువత ఆధ్వర్యంలో ప్రచారంలో పాల్గొని రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, యువతకు మంచి భవిష్యత్ అందించాలన్న,విజన్ గల నాయకుడు చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని తెలిపుతూ,బాబు సూపర్ 6 పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందిస్తున్న మాజీ శాసన సభ్యులు %డ% నియోజకవర్గ అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ కుమారుడు జస్వంత్ కుమార్ ఒక్క ఛాన్స్ అని ఈ ప్రభుత్వం అందరిని మోసం చేసిందని, ఒక్క ఛాన్స్ తో రాష్ట్రం ఎంతో వెనుక బడిపోయింది,యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని మోసం చేయడంతో,ఉపాధి లేక తప్పు దోవ పడుతుంది రాష్ట్రం అన్ని రంగాలలో వెనుక బడి పోయింది విద్యుత్ చార్జీలు పెంచము అని చెప్తూనే పెంచేశారు ఏపీఎస్ఆర్టీసీ చార్జీలు,నిత్యవసర సరుకులు ధరలు పెంచారు కావున ఉమ్మడి బిజెపి, టిడిపి, జనసేన కలయిక లో ఏర్పడే ప్రభుత్వం కు అందరూ స్వాగతం పలికి ఈ ప్రభుత్వానికి చమర గీతం పాడాలని అన్నారు.

వైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో సత్యవేడులో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం : ఎంటెక్ బాబు

సత్యవేడు, మార్చి 16 (శ్రీచక్ర) :

సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే ఆశావహులు అభ్యర్థి ఎంటెక్ బాబు మరియు మైనార్టీ అధ్యక్షులు గౌస్ మొహిద్దిన్ శనివారం ఉదయం 10 గంటలకు సత్యవేడు నియోజకవర్గంలో ఇందిరమ్మ అభయ హస్తం ద్వారా కాంగ్రెస్ పార్టీ జాతీయ లేక రాష్ట్రస్థాయిలో అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు లక్ష రూపాయలు సంవత్సరానికి కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే ఆశావహులు ఎంటెక్ బాబు(కె వి బాబు) మరియు మైనార్టీ అధ్యక్షులు గౌస్ మొహిద్దిన్ మరియు మండల్ నాయకులు ఎం సుబ్రహ్మణ్యం, మహిళా కార్యకర్తలు ఏ విజయమ్మ, సుధా, అనూష, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగళం సభకు తరలిరావాలి

గూడూరు, మార్చి 16 (శ్రీచక్ర) :

వైసీపీ పాలనలో ఇబ్బందులు పడ్డ అన్ని వర్గాల ప్రజలు చిలకలూరిపేటలో జరిగే ప్రజా గళం సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా జన సేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్ర శేఖర్ రావు కోరారు. గూడూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట సమీపంలోని బోప్పూడి వద్ద జనసేన్,బీజేపీ,టీడీపీల ఆధ్వర్యంలో జరిగే సభలో అన్ని వర్గాల ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న ప్రజా వ్యతిరేకతను తెలియచేయడం జరుగుతుందని,ఈ సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోది రాష్ట్ర భవితకు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. 2014 ఎన్నికల్లో విజయం సాధించిన మూడు పార్టీల కాంబినేషన్ 2024 ఎన్నికల్లో పునరావృతం కావడం ఖాయమన్నారు. ప్రజా గళం సభను విజయవంతం చేసేందుకు జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పిఓసీ మోహన్, నాయకులు ఇంద్రవర్ధన్, అవినాష్, సనత్, రాజశేఖర్, పెంచలయ్య, మురళి, సాయి, శివ, వసంత్, శంకర్, సన్ని తదితరులు పాల్గొన్నారు.

సైకో జగన్ పాలనకు సెలవు టిడిపి నాయకులు

గూడూరు, మార్చి 16 (శ్రీచక్ర) :

ఎన్నికల కోడ్ అమలు లో భాగంగా మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు సైకో పాలనకు ఇక సెలవు అని పట్టణలోని గమళ్లపాలెం నందున్న ఎన్టీఆర్ విగ్రహం ముందర బాణా సంచా కాల్చి సంబరాలు నిర్వహించిన నాయకులు మరియు యువత మాట్లాడుతూ వైసీపీ ఫ్యాన్ రెక్కలు ముక్కలవటం ఖాయం ఈరోజు నుంచి రాక్షస పాలన నుండి ప్రజలకు విముక్తి లభించింది ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్ ను ఇంటికి పంపడానికి సిద్దంగా ఉన్నారు జగన్ రెడ్డి ఐదేళ్లే విధ్వంసక, విద్వేష పాలనతో రాష్ట్రాన్ని అన్ని విధాల నాశనం చేశారు.ఎస్సీ, ఎస్టీకి చెందిన 28 పథకాలు, బీసీకి చెందిన 30 పథకాలు, మైనార్టీలకు చెందిన 11 పథకాలను రద్దు చేసి వందలాదిమందిపై మారణహోమం సృష్టించిన నీ పాలనకు ముగింపు పలికే సమయం ఈరోజుతో మొదలైంది ఐదేళ్లలో మేనిఫెస్టోలో 30% హామీలను కూడా అమలు చేయకుండా అన్ని వర్గాలవారిని వంచించిన నిన్ను శాశ్వతంగా రాజకీయ సమాధి చేస్తారు జగన్ రెడ్డికి ఓటు వేయొద్దని రక్తం పంచుకొని పుట్టిన సొంత చెల్లెళ్లే చెబుతున్నారు తాడేపల్లి ప్యాలెస్ నుంచే కాదు, ఈ రాష్ట్రం నుంచి కూడా ప్రజలు తరిమి కొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస రావు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, మధు రెడ్డి, మన్నెమాల సుబ్బయ్య,బాబు,జాఫర్ హుస్సేన్,యువత వేముల సునీల్, గుండాల సందీప్, పురిణి దయాకర్, అరుణ్ కుమార్,పార్వతయ్య,అరవిందు,రాష్ట్ర టిఎన్ఎస్ సభ్యులు అసనాపురం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

13వ వార్డులో ఇంటి పట్టాల పంపిణీ పట్టాలు పంపిణీ చేస్తున్న కాంద్ర నారాయణరెడ్డి

గూడూరు రూరల్, మార్చి 16 (శ్రీచక్ర) :

గూడూరు పట్టణంలోని 13వ వార్డులో శనివారం జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను వైసీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాంద్ర నారాయణ రెడ్డి చేతులమీగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఇళ్లతోపాటు రిజిస్ట్రేషన్ పత్రాలు అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో 13వ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు వాగ్దానాలకు మోసపోవద్దు

- **కోటలో వైఎస్ఆర్ చేయూత కార్యక్రమం**

కోట, మార్చి 16 (శ్రీచక్ర) :

రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం టీడీపీ,జనసేన,బీజేపీ పార్టీలు లేనిపోని ఇచ్చే వాగ్దానాలును ప్రజలు నమ్మి మోసపోవద్దు అని ఎమ్మెల్సీ, గూడూరు వైసీపీ అభ్యర్థి మేరిగ.మురళి అన్నారు.ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమీపంలో వై ఎస్ ఆర్ క్రాంతి పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నయ్య ఆధ్వర్యంలో వై ఎస్ ఆర్ చేయూత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ మేరిగ.మురళి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి లు హాజరయ్యారు.ఈ సమావేశంలో మేరిగా మురళి మాట్లాడుతూ వైసీపీ పార్టీని ఓడించాలని ఏకమయ్యే పార్టీలకు ఎన్నికల్లో మహిళలు బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో చెందోడు వైసిపి యువ నాయకులు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి,దేవా రెడ్డి నాగూర్ రెడ్డి,దువ్వూరు రమణారెడ్డి,షేక్ మొబిన్ భాష,యరటపల్లి మధుసూదన్ రెడ్డి,శ్రీరామ్ గురుస్వామి,నరమాల రమణయ్య,వైసిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,వైయస్సార్ కాంతి పథకం సీసీలు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మళ్లీ జగన్ అన్నే సీఎం కావాలి

- **చెందోడు వైసీపీ యువ నాయకులు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి**

కోట, మార్చి 16 (శ్రీచక్ర) :

రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కు మళ్ళీ సీఎం కావడం అని అన్నారు. ఈ సందర్భంగా శనివారం కోట మండలంలో ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ చేయూత కార్యక్రమానికి విచ్చేసిన చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి మహిళలతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసి మరల సీఎంని చేయాలని కోరారు.అదేవిధంగా అనంతరం ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. మీకందరికీ నేను న్యాయం చేసి ఉంటేనే నాకు ఓటేయమని అడిగే సీఎం మరొకరు ఎవరూ దేశవ్యాప్తంగా లేరని అన్నారు.

గూడూరు మండలం చేమిర్తి గ్రామంలోనిలోని ప్రధాన సమస్యను పరిష్కరించండి

గూడూరు రూరల్, మార్చి 16 (శ్రీచక్ర) :

పట్టా పొలంలోని వ్యవసాయ బావిని పూడ్చేందుకు అనుమతి ఇవ్వండి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే బావి ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు వ్యవసాయ బావి నివాస గృహాలకు పది అడుగుల దూరంలో, ప్రభుత్వ పాఠశాలకు పక్కనే ఉండటంతో పొంచి ఉన్న ప్రమాదం బావిని పూడ్చుకునేందుకు అనుమతి కావాలని మూడు నెలలుగా అధికారులు చుట్టూ తిరుగుతున్న బాధితుడు డేరంగుల రత్నయ్య గ్రామస్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని భావిని పూడ్చేందుకు ముందుకు వచ్చిన రత్నయ్య మూడు నెలలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కరించని వైనం ప్రధాన రహదారి పక్కనే వ్యవసాయ బావి ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు సర్వేనెంబర్ 98/9బి లో 77 సెంట్లు పట్టా పొలంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న వ్యవసాయ బావి ఇప్పటివరకు బావిలో ఎనిమిది గేదెలు పడి ప్రమాదవశాత్తు మృతి చెందిన పరిస్థితి మా పట్టా పొలంలో ఉన్న బావిని పూడ్చుకునేందుకు మాకు అనుమతి కావాలని వేడుకుంటున్న రత్నయ్య అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్న బాధితుడు.

రాజీ మార్గమే రాజ మార్గం

జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం

గూడూరు, మార్చి 16 (శ్రీచక్ర) :

రాజీ మార్గమే రాజ మార్గమని లోక్ అదాలత్ లో కేసులు రాజీ చేసుకోవడంతో సమయం, డబ్బును ఆదా చేసుకోవచ్చని గూడూరు ఏడవ అదనపు జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం వెల్లడించారు. శనివారం గూడూరు పట్టణంలోని కోర్టు హాల్లో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. పలుకేసుల్లోని కక్షిదారులు పాల్గొన్నారు. ఏడవ అదనపు జిల్లా జడ్జి పర్వీన్ సుల్తానా బేగం మాట్లాడుతూ చిన్న చిన్న గొడవలతో కేసులు పెట్టుకుని ఏళ్ల తరబడి కోర్టు చుట్టూ తిరగడం వలన డబ్బు, సమయం వృధా అయిపోతుందనిన్నారు. న్యాయస్థానాల్లో కేసులు తగ్గించేందుకు విరివిగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారని, కేసులు రాజీ చేసుకోవడం వలన ఇరు వర్గాలవారు మనశ్శాంతిగా జీవించవచ్చని సూచించారు. ఈ సమావేశంలో సబ్ జడ్జిలు, లాయరు, కక్షిదారులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు సన్మానం

గూడూరు రూరల్, మార్చి 16 (శ్రీచక్ర) :

మాజీ ఎమ్మెల్యేను సన్మానిస్తున్న తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మొదటి లిస్ట్‌లో గూడూరు నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించిన పాశిం సునీల్ కుమార్ ని ఆయన స్వగృహంలోనే శనివారం తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదా శివం కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పార్లమెంట్ సాధికార సమితి సభ్యులు, పట్టణ బీసీ సెల్ నాయకులు పాల్గొన్నారు.